## కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
8లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 7, మార్చి, 2023 16 పేజీలు


## వద్దు బిడ్డో...
# ఉత్తరాదికి

- ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లి ఉన్మాదులుగా మారుతున్న యువత
- ఉత్తరాది నుండి దక్షిణాది రాష్ట్రాలకు పాకిన గంజాయి నిషా





ప్రభాతవార్త, నల్లబెల్లి:

గత 30 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి సాగు, విక్రయాలు, రవాణా, జరిగేది. ఇది జగమెరిగిన సత్యం. నాటి నుండి నేటి వరకు ఉన్న పాలకులు ఈ దక్షిణాది రాష్ట్రాలలో పూర్తిగా గంజాయి సాగు, రవాణాపై ఉక్కుపాదం మోపి నామరూపాలు లేకుండా చేసిన ఘనత పోలీసుల సహకారంతో జరిగింది. ప్రస్తుతం దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలైన హర్యాన, ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, గుజరాత్, పంజాబ్, రాష్ట్రాలలో గంజాయి సాగు లక్షల ఎకరాల్లో సాగవుతున్నా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం కట్టడి చేయకపోవడంతో దేశవ్యాప్తంగా మళ్లీ ఈ గంజాయి నిషా దిన దిన ప్రవర్ధమానమైన వ్యాపిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... చదువుల పేరుతో ఉత్తరాదికి వెళుతున్న మన యువత కూడా అక్కడ గంజాయికి బానిసలుగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

2లో..



## పోలీసులకు సవాల్‌గా మారిన
# ప్రీతి కేసు

- ప్రీతి మరణంపై అనుమానాలెన్నో...
- హత్యా... ఆత్మహత్యా..?
- టాక్సికాలజీ రిపోర్టులో ఎలాంటి విషపదార్థాలు లేవని వెల్లడి

వివరాలు 2లో..

ప్రభాతవార్త- వరంగల్ క్రైం:

వైద్య విద్యార్థి ప్రీతి మరణం కూడా పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఫిబ్రవరి నెలలో ఆత్మహత్య చేసుకుంది. అదే నెల 26న హైదరాబాద్‌లోని నీమ్స్‌లో చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ నేపథ్యంలో ఆమె మరణానికి కారణమైన సీనియర్ వైద్య విద్యార్థి సైఫ్‌పై ప్రాథమికంగా కేసు నమోదు చేసి 14 రోజుల రిమాండ్‌కు తరలించారు. అనంతరం పోలీసులు కేసుపై పోలీసులు పరిశోధన చేపట్టడానికి సైఫ్‌ను పోలీసులు తమ కస్టడిలోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఈలోగా టాక్సికాలనీ రిపోర్టుతో సంచలన విషయాలు బయటికి వస్తున్నాయి. ఆమె విషపూరితమైన ఇంజక్షన్‌తో చనిపోయినట్లు నిర్ధారించిన పోలీసులకు టాక్సికాలజీ రిపోర్టులో ఆమె విషరసయానాలు తీసుకోలేదని తెలిసింది.

# అమ్మకానికి ప్రభుత్వ భూమి



16లో..

- భూప్రక్షాళనకు ముందు...ప్రభుత్వ భూమి..
- భూప్రక్షాళన తరువాత పట్టాభూమి
- (ప్రభుత్వ భూమిలో) పట్టాతో భూ రియల్టర్ల జోరు
- తహశీల్దార్ తోట శ్రీనాథ్ పట్టా మార్పిడి భూలీల
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు
- విచారణకు ఆదేశించిన కలెక్టర్ శశాంక

## అభివృద్ధికి ఆమడ దూరంలో
# ఎర్రగట్టు జాతర

- గత ఐదేండ్లుగా పుల్ల దాటని పనులు
- తాగునీటి కోసం భక్తులకు తప్పని తిప్పలు
- వాష్‌రూంల ఏర్పాట్లపై దృష్టి సారించని కమిటీ
- ఎండలో దర్శించుకోనున్న ఎంకన్న భక్తులు



హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 06:

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని హసన్‌పర్తి మండలంలో కొలువై ఉన్న ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు నేటి నుండి ఐదు రోజులపాటు నిర్వహించుటకు ఉత్సవ కమిటీ పాలక మండలి కమిటీ ఏర్పాట్లను పూర్తిచేశారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు తిలకించడానికి ఉత్తర తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్ తదితర జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరౌతారు.



2లో..

# గంజాయ్

(మొదటి పేజీ తరువాయి..)

దక్షిణాది రాష్ట్రాల నుండి ఉన్నత చదువుల కోసం గుజరాత్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్ రాష్ట్రాలకు వెళ్లిన యువత 77 శాతం ఈ గంజాయి, హిరాయిన్ లాంటి మత్తు పదార్థాలతో పాటు గుట్కా కైనీ, లాంటి వాటికి అలావాటు పడి తమ ఉజ్వల భవిష్యత్‌ను కోల్పోవడంతో పాటు ఉన్నత చదువులకు అని వెళ్లి ఉన్మాదులుగా మారుతున్నారని పలువురు మేదావులు, విద్యావంతులు ఆ ప్రాంతాలకు విహారయాత్రల కోసం వెళ్లిన క్రమంలో కంటపడిన సంఘటనలు పలువురిని కంటతడి పెట్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశ భవిష్యత్ నేటి యువత చేతిలో ఉందని సభలు, సెమినార్‌లలో చెబుతున్న పాపలకులు ఇలాంటి గంజాయి నిషాకు యువత అలవాటు పడుతుందన్న విషయాన్ని గమనించక పోవడం బాదాకరం. ఉత్తరాధి రాష్ట్రాలకు విహార యాత్రకు వెళ్లిన దక్షిణాది రాష్ట్రాల యాత్రికులు ఇదేంటి ఇక్కడ గంజాయి సాగును కట్టడి చేయరా...! ఇక్కడి పాలకులు, నిఘా వ్యవస్థ ఏమి చేస్తుందని వారు అక్కడి స్థానికులను అడిగితే ఈ గంజాయి పెంపకం సాదు సంఘువుల కోసమే అని పాలకులు చెబుతున్నారని అని వారి బాషలో చెప్పడం ఆ యాత్రికులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇదిలా ఉండగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, రాష్ట్రాల్లోని ఆయా ఉన్నత చదువులకు సంబందించిన యూనివర్సిటీలకు ఉత్తరాధి రాష్ట్రాల నుండి గంజాయి అతి రహస్యంగా రవాణా కావడంతో ఇక్కడి యువత ఆ నిషాకు బానిసై ఉజ్వల భవిష్యత్‌ను కోల్పోయి ఉన్మాదులుగా మారడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో గత నాలుగు సంవత్సరాల నుండి దక్షిణాది రాష్ట్రాలలో ఆయా మెడికల్ కళాశాలలు, తదితర కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు చదువుతున్న మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల దక్షిణాది రాష్ట్రాలలో గుట్కా, కైనీ, జర్దా, తంబాకు లాంటి పదార్థాలపై కట్టుదిట్టమైన ఉక్కు పాదం మోపినప్పటికి ఉత్తరాధి రాష్ట్రాల ఆయా కంపెనీల యజమానులు భారత అత్యున్నత న్యాయస్థానం ద్వారా అనుమతి తెచ్చుకోవడంతో మళ్లీ దక్షినాది రాష్ట్రంలో పైన తెలిపిన పదార్థాలు మార్కెట్లలో కోకొల్లలుగా కనవడుతున్నాయి. ఇప్పటికైనా ఉత్తరాది రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ఈ గంజాయి సాగు, గుట్కా తదితర విక్రయాలపై ఉక్కు పాదం మోపి దేశంలోని యువతకు మంచి భవిష్యత్‌ను అందించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు విద్యావంతులు పేర్కొంటున్నారు.

ఉత్తారాది రాష్ట్రాలకు ఉన్నత చదువుల కోసం వెళ్లిన యువత ఎక్కువ శాతం ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడటమే కాక తమ ఇండ్లలోకి తిరిగి వచ్చేటప్పుడు ప్యాకెట్ల రూపంలో గంజాయిని తీసుకొచ్చి సిగిరెట్, బీడీలలో ఉన్న పొగాకును తొలగించి అందులోని ఎండిన గంజాయిని ఆ గొట్టాలలో నింపి సిగిరేట్ రూపంలో పొగను పీలుస్తూ ఆస్వాదిస్తున్నారు. ఇదేంటని సంబందిత విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారిపై సైతం దాడి చేసిన సంఘటనలు కోకొల్లోలుగా కనిపిస్తున్నాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఆత్మకూరు, నల్లబెల్లి, ములుగు మండలం, భూపాలపల్లి, రఘునాథపల్లి, శాయంపేట, నెక్కొండ, నర్సంపేట, హసన్‌పర్తి, జనగామ, మహబూబాబాద్, కురవి, ఎల్కతుర్తి



మండలాలతో పాటు (త్రినగరి) హన్మకొండ, వరంగల్, ఖాజిపేట పట్టణాలలో ఉన్న కొంత మంది యువత ఈ గంజాయి, హెరాయిన్‌లకు అలావాటు పడి ఎప్పటికి మత్తులో మునిగి తేలడం కనిపిస్తున్నాయని పలువురు విశ్వాసనీయంగా తెలిపారు. ఏదేమైనా ఇలాంటి అలవాట్లకు బానస కాకుండా ఇక్కడి ప్రభుత్వాలు, ఉత్ధరాధి ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి బంగారు భవిష్యత్ కోసం ఎదురు చూసే యువతి యువకులను కాపాడాల్సిన బాధత్యత ఎంతైనా ఉందని పలువురు మేదావులు, విద్యావంతులు ప్రభాతవార్తతో పేర్కొన్నారు. నేటి యువతకు రేపటి భవిష్యత్ లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో ఎర్రగట్టు జాతర

దినదినం భక్తుల సంఖ్య పెరుగుతున్నప్పటికి జాతర ప్రాంగణంలో భక్తులకు కనీస సౌకర్యాల ఏర్పాట్లు పెరగడం లేదు. దీంతో జాతరకు వచ్చే భక్తులకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని గత ఐదేల్లుగా జాతర ప్రాంగణంలో ఇప్పటికి శాశ్వత అభివృద్ధి పనులు జరగక పోవడం భధాకరం అని జాతరకు వచ్చే భక్తులు వాపోతున్నారు. అధికారులు అదికార ప్రజాప్రతినిధులు జాతరలో భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో విఫలం అయ్యారని ప్రజలు భక్తులు అసహ్యానికి గురౌతున్నారు.

**మంచినీటి ఏర్పాట్లలో విఫలం:**

ఎండాకాలం ఆరంభంలో మొదలౌతున్న జాతరకు వచ్చే భక్తులకు శాశ్వత ఏర్పాట్లుగానీ తాత్కాలిక ఏర్పాట్లు చేయడంలో కమిటి సభ్యులు ఆలయ సిబ్బంది విఫలం అయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు. లక్షల కొలది భక్తులు ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు వస్తారని కనీసం మంచి నీటి సమస్యను తీర్చే పరిస్థితి జాతరలో లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతర జరిగే ఐదురోజులు భక్తులకు చాలీ చాలని ఏర్పాట్లు చేసి చేతులు దులుపుకుంటున్నారని అదే పద్దతిలో ఈ సంవత్సరం కూడా పాలకమండలి జాతరను నిర్వహించుటకు సిద్ధం అయినట్లు తెలుస్తుంది.

**అసంతృప్తిగా మరుగు దొడ్లు:**

జాతరకు వచ్చే మహిళా భక్తులకు అసంతృప్తిగా వాష్‌రూంమ్స్ మరుగు దొడ్లు ఉండడంతో మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎవరో భక్తులు ఎప్పుడో తమ భక్తిని చాటుతూ ఒకటి రెండు వాష్‌రూంమ్స్ మరుగుదొడ్లు ఇప్పటికీ వాటినే వాడే పరిస్థితి ఉండడం భాదాకరం అంటున్నారు. భక్తులనుండి లక్షల్లో వస్తున్న చందాలను ఆలయ కమిటి పాలక మండలి ఏం చేస్తున్నారు అర్థం కావడం లేదని మహిళా భక్తులపై నిర్లక్ష్యం తగదని అంటున్నారు.

**భక్తులకు తప్పని ఎండ దెబ్బ:**

ప్రతి సంత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎండ తప్పడం లేదని ఆలయ సమీపంలోని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రత్యేక దర్శనంకు వచ్చేవారే భక్తులా సాదారన దర్శనంలో వచ్చేవారు భక్తులు కార అని ప్రశ్నిస్తున్నారు. సామాన్య భక్తులకు ఎండ డెబ్బ తాకకుండా ఏర్పాట్లు చేయక పోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం చైర్మన్‌గా పదవి భాధ్యతలు స్వీకరించే క్రమంలో కింది నుండి పై అలయం వరకు భక్తులకు రేకుల షడ్లు ఏర్పాటు చేస్తానని ఎంకన్న సాక్షిగా ప్రకటన చేసిన చైర్మన్ నామమాత్రంగా వసతులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నాడని భక్తులు ప్రజలు ఆగ్రహం చేస్తున్నారు.

**ఉత్సవ విగ్రహంలా కమిటి సభ్యులు:**

జాతరలో భక్తులకు ఎలాంటి శాశ్వత సౌకర్యాలు అభివృద్ధి పనులు చేయకపోవడంతో కమిటి సభ్యులు చైర్మన్‌కు తొత్తులుగా మారారని ఉత్సవ విగ్రహంలా మిగిలి పోయారని స్థానికి ప్రజలు చర్చించుకుంటున్నారు. గత దశాబ్దకాలం క్రితం పాత కమిటి చేసిన అభివృద్ధి తప్పా ఇప్పటి కమిటి చేసిన అభివృద్ధి ఏం లేదని చందాల రూపంలో ఇచ్చే భక్తులు పెరిగినా భివృద్ధి మాత్రం ఏమాత్రం ముందకు వెల్లడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా ఉత్సవ కమిటి సభ్యులు పాలక మండలి సభ్యులు భక్తితో ఆలోచించి ఎంతో ప్రాముఖ్యత కలిగిని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి భక్తులకు శాశ్వత సౌకర్యాలు కల్పించాలని భక్తులు స్థానికి ప్రజలు కోరుతున్నారు.

## రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, మార్చి6 ప్రభాతవార్త:**

రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం, కొణిజర్ల మండలం తనికెళ్లలోని రేషన్ షాపులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ షాపుల్లో నిల్వలు, పంపిణీ, ప్రారంభ నిల్వల వివరాలను పరిశీలించారు. రేషన్ కొరకు వచ్చిన వినియోగదారులతో మాట్లాడుతూ.. సమయానికి రేషన్ అందతున్నది లేనిది, తూకం సక్రమంగా ఉంటున్నది లేదని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంపిణీ ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఉన్నాయో తెలుసుకున్నారు. నిల్వ వివరాలు అందించే రేషన్ ఉచితంగా అందిస్తున్నది పట్టికలో పొందుపర్చి వినియోగదారుకు కనిపించేలా స్పష్టంగా బోర్డులో ప్రదర్శించాలని చౌక దుకాణాల డీలర్లను ఆదేశించారు. అదేవిధంగా రేషన్ పంపిణీలో పారదర్శకంగా ఉండేందుకు ఆను లబ్ధిదారుడు స్వయంగా వచ్చి రేషన్ తీసుకునే విధానం ద్వారా పంపిణీ ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సోములు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులకు సవాల్‌గా మారిన ప్రీతి కేసు

(మొదటి పేజీ తరువాయి..)

**హత్యా... ఆత్మహత్యా....?**

పోలీసులకు అందిన టాక్సికాలజీ రిపోర్టులో ప్రీతి ఎలాంటి విష రసాయన అనవాళ్లు లేవనే విషయాన్ని వైద్యులు గుర్తించారు. విషపూర్తిమైన ఇంజక్షన్ తీసుకొని మరణించిందని ప్రాథమికంగా అంచనాకు వచ్చిన పోలీసులు అనంతరం ఆమె శరీరం నుంచి సేకరించిన అవయవాల్లో ఎలాంటి విష రసాయన అనవాళ్లు లేవని వైద్యులు గుర్తించారు. దీంతో ప్రీతి మరణంపై అనుమానాలు రేకెత్తాయి. మొదట్లో విషపూరితమైన ఇంజక్షన్ తీసుకొని మరణించినట్లు ప్రచారం కావడంతో పోలీసులు అదేదిశగా కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఆమె శరీరంలో ఎలాంటి విష రసయనాలు లేకపోవడంతో కేసును మరింత లోతుగా విశ్లేషిస్తున్నారు. ఆమె కళ్లకు నాలుగు గంటల పాటు టేపు వేసి ఉంచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రీతి కేసును అనుమానస్పద మృతిగా పోలీసులు మారుస్తున్నట్లు తెలుస్తుంది.

**ప్రీతి ఆత్మహత్య చేసుకునే పిరికిది కాదు... తల్లిదండ్రులు...**

ప్రీతి ఆత్మహత్య చేసుకున్నప్పటి నుంచి కుటుంబ సభ్యులు ప్రీతి ఆత్మహత్య చేసుకునే వ్యక్తి కాదని వాదిస్తున్నారు. తమ అమ్మాయి చాలా ధైర్యవంతురాలు అని చెప్పారు. దీంతో వారి వాదనకు మరింత భలం చేకూరుతుంది. ప్రీతి ఆత్మహత్య చేసుకున్నట్లు చెబుతున్న పోలీసులకు ఆత్మహత్యకు సంబందించిన ఆనవాళ్లు లేకపోవడంతో ప్రీతి మరణంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రీతి మరణించిన తర్వాత ఆమెకు చికిత్స అందించారని తల్లిదండ్రులు వాదించారు. ఆమెకు డయాలసిస్ చేశారని, చేయాల్సిన అవసరం ఏముందని తల్లిదండ్రులు వాదించారు.

**పారదర్శకంగా విచారణ జరిగేనా...**

వైద్య విద్యార్థి ప్రీతి ఆత్మహత్య చేసుకున్నట్లు ఇన్నాళ్లు అందరు భావించగా ప్రస్తుతం ఆమె మరణం మరో సంచలనానికి దారితీసింది. దీంతో విచారణకు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆమె మరణంపై పారదర్శంగా విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రీతి మరణానికి కారణాలు ఏమిటని విషయానికి సరైన సమాదానం కోసం వేచి చూడాల్సి వస్తుంది.

## భద్రాద్రి మహిళా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాద్రి మహిళా సంరక్షణ సమితి వారి ఆధ్వర్యంలో ఆది, సోమవారాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భద్రాచలంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాలులో భద్రాద్రి మహిళా సమితి అధ్యక్షురాలు నందూరి అనురాధ ఆధ్వర్యంలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న గిరిజన కార్పొరేషన్ డీఎం వాణి మాట్లాడుతూ.. నేడు మహిళలు అన్ని రంగాలలో పురుషులకు కన్నా ధీటుగా రాణిస్తున్నారని, అయినా అనేక చోట్ల మహిళలు వివక్షకు లోనవుతున్నారని అన్నారు. మహిళా సంరక్షణ కొరకు ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందించిన ఆచరణలో అనేక చోట్ల విఫలం అవుతున్నాయని రేపటి మహిళా దినోత్సవ రోజు నుండి అయినా ప్రభుత్వాలు మహిళలకు కోసం ఏర్పాటు చేసిన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా సమితి అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో ముందుండి ఆత్మీయతకు, అనురాగానికి, అనుకోవకు లోబడి నడుచుకుంటున్నారని అదేవిధంగా ఎటువంటి సమస్యలను ఎదుర్కోవడానికైనా మనోధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. మహిళలు లేనిదే జననం లేదు .. జగతి లేదని .. అంతటి విలువ గల అపురూపమైన స్త్రీ శక్తికి అపురూపమైన బహుమతిగా ప్రభుత్వాలు కల్పించిన రేపటి రోజును మహిళా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు డా.స్పందన, పబ్లిక్ ప్రాసిక్యూటర్ దుర్గాభాయ్, న్యాయవాది సంకా నర్మద,మల్లిక, రమ, త్రివేణి, మంజుల పాల్గొన్నారు.



# ఈ రహదారికి మోక్షం ఎప్పుడు..?

**రోడ్డు విస్తరణ కోసం ఎదురు చూస్తున్న సమీప ప్రజలు**
**పట్టించుకునే నాథుడు కరువు**

**నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల అంతర్గత రోడ్లతో పాటు ఆయా గ్రామాలను అనుసందానం చేసే రహదారుల విస్తరణ అభివృద్ధి పనుల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రతిష్టాత్మకంగా అభివృద్ధే ద్యేయంగా ముందకు వెళ్తున్న తరుణంలో కొన్ని గ్రామాలకు రెండు దశాబ్ధాల కాలం నుండి ఆ రహదారులకు విస్తరణ, పక్కా రోడ్ల నిర్మాణం లేక ఈ రోడ్లకు మోక్షమెప్పుడో అని ఎదురుచూస్తున్న సంఘటన మండలంలోని గుండ్లపహాడ్ నుండి వయా గొల్లపల్లి మీదుగా మేడపల్లి గ్రామాల మధ్య చోటుచేసుకుంది. మేడపల్లి, రాంపూర్ జంట గ్రామాల ప్రజలతో పాటు ఆసరవెల్లి గ్రామపంచాయతీ గొల్లపల్లి, లక్ష్మితండా గ్రామాల ప్రజలు నల్లబెల్లి మండల కేంద్రానికి రావాలంటే అటు నర్సంపేట మండలం ఇటుకాలపల్లి క్రాస్ జాతీయ రహదారి నుండి లేదా, గోవిందాపూర్ గ్రామ క్రాస్ నుండి మండల కేంద్రానికి రావాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఈ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే నేరుగా రహదారి లేక చుట్టు తిరిగి గుడిలోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బజ్జుతండా గుండ్లపహాడ్ మీదుగా గొల్లపల్లి, మేడపల్లి గ్రామాలకు మధ్య కేవలం మూడు కిలో మీటర్ల దూరం ఉండటంతో ఈ రహదారిని పక్కా రోడ్డుగా పాలకులు నిర్మించినట్లయితే మండల కేంద్రానికి మేడపల్లి, రాంపూర్ జంట గ్రామాలకు అతి తక్కువ దూరం ఉంటుందని సమీప గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. గుండ్లపహాడ్ నుండి మేడపల్లికి వెళ్లే ఈ రహదారిలో మూడు లోలెవల్ కాజ్వేలు, ఒకటి చిన్నపాటి వంతెన నిర్మించి పక్కా తారు





రోడ్డును ఏర్పాటు చేస్తే సమీప గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ రహదారిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ రహదారిపై దృష్టి పెట్టి అన్ని గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనుల మాదిరిగా ఈ రహదారిని అభివృద్ధి చేయాలని సమీప గ్రామాల ప్రజలు కోరారు.

# ఖాదర్‌పేటలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త**

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదుల్లో పాటాలు బోధిఒచడం ఎంతో ఆకట్టుకుంది. కాగా హెచ్ ఎంగా తేజస్విని, డీఈవోగా అభినయ్, ఎంఇవోగా రుత్విక్‌లు వ్యవహరించారు. అనంతరం వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల హెచ్ఎం కట్టస్వామి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్యామ్‌సుందర్, నర్సయ్య తదిత ్రులు పాల్గొన్నారు.

**లింగాపురంలో....**

లింగాపురంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించడం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్, పాఠశాల హెచ్ఎం లడే రవీందర్, ఉపాధ్యాయులు రవి, బ్రహ్మాచారి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మందపల్లి పాఠశాలలో విద్యార్థుల హోలిసంబరాలు

**దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త**



మండలంలోని మందపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యా యులు ముందస్తుగా హోలి సంబరాలను ఘనంగా సోమవారం నిర్వహించారు. విద్యార్థులు చిన్నాపెద్దా తారత మ్యం లేకుండా ఒకరినొకరు రంగులు పూసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కర్నకంటి రాంమూర్తి మాట్లాడుతూ జాతీయ సమైఖ్యతను తెలియజేసేది హోలి పండుగ అన్నారు. సహజసిద్దమైన రంగులతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అప్పాల నిర్మళ, పాల్గొన్నారు.

## ఎంపి కోమటిరెడ్డికి గుణపాఠం తప్పదు

**చెన్నారావుపేట, జనవరి 6, ప్రభాతవార్త**



గౌడ కులస్తులను కించపరిచేలా మాట్లాడిన భువనగిరి ఎంపి కోమటిరెడ్డికి గుణపాఠం తప్పదని గౌడ సంఘం నూతన కార్యదర్శి కత్తి స్వామిగౌడ్ అన్నారు. ప్రజా వైద్యునిగా పేరొంది ప్రజలకు సేవ చేస్తున్న చెరుకు సుధాకర్‌గౌడ్‌ను కించపరిచేలా ఎంపి కొమటిరెడ్డి చేసిన వాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు మండలంలోని పాపయ్యపేట గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామిగౌడ్ పాల్గొని మాట్లాడారన్నారు. ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. దీనిపై ఎంపి బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర సుదర్శన్‌గౌడ్, మేడి ప్రభాకర్‌గౌడ్, మేడి సుధాకర్‌గౌడ్, కత్తిచంద్రమౌళి, బుడిగె దశరథం, ఆకుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలి

**ఖానాపురం, మార్చి 6, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామి పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలని లేని యెడల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలతో పాటు ఉత్తర యుద్ద మొదలు పెడుతామని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజులు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి నిధులు తగ్గిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర యుద్దం



కార్యక్రమాన్ని మొదలు పెడుతామని దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి రైతు కూలీపైన ఉందని అన్నారు. లేబర్ హక్కుల చట్టం ప్రకారం కనీసం రోజు వారి కూలీ కూడా ఉపాధిహామి పథకం కూలీలకు రావడం లేదని అన్నారు. ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం వల్ల రైతులతో పాటు రైతు కూలీలు కూడా న్యాయం మేలు జరుగుతుందని అన్నారు. ఈ ఉత్తర యుద్ద కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేదిన బుదరావుపేట మంగళవారిపేట గ్రామాల్లో పదిన ఖానాపురంలో 11న దర్మారావుపేట, రంగాపురం, కొత్తూరు 12న అశోక్‌నగర్, దబ్బీర్‌పేట గ్రామాలలో ఉత్తరయుద్ధం కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రవి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఆర్ఎస్ఎస్ జిల్లా సభ్యుడు బొప్పిడి పూర్ణ, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ఉప్పరపల్లిలో సైన్స్ వారోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం సైన్స్ వారోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. సైన్స్ విభాగంలో విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన ఉపన్యాసర రంగోలి పోటీలు నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబీషన్‌కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా హెచ్ఎం ఫ్లోరెన్స్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన శాస్త్ర సాంకేతిక రంగంలో పట్టును సాధించాలన్నారు. ఎంతో మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. నూతన ఆవిష్కరణలు చేపట్టిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతిభా వంతులకు ఎల్లప్పుడు ప్రోత్సాహాన్ని సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం సమన్వయ కర్త జన్నపురెడ్డి ఉమారాణి, సహాయ సమన్వయ కర్త పిన్నింటి బాలాజీ రావు, ఉపాధ్యాయులు మాధవి, సుందర్, రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, మమత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నెక్కొండ, మార్చి 6, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురి మహిళలను సన్మానించారు. సర్పంచ్ సొంటిరెడ్డి యుమున రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఇవో, వెటర్నరి డాక్టర్, ఎంపిడివో, సూపరిండెంట్,జేపి, అంగన్‌వాడీ టీచర్లను, ఏఎన్ఎం, ఆశాలను, ఇజీఎస్ టీఏలు, ఈసీలు, ఐకేపి, మహిళ సంగెం అధ్యక్షురాలు, ఆఫీస్ స్టాఫ్, జీపీ సిబ్బందిని శాలువాలతో స్కరించారు.

## పేద ప్రజలకు అండగా ఎర్ర జెండా

**చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త**

పేద ప్రజలకు అండగా ఎల్లప్పుడు ఎర్రజెండా పోరాడుతుందని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమ కొండ శ్రీధర్ అన్నారు. లింగగిరి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెల స్థలాన్ని సోవ ువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడినప్పటికి ఎంతో మంది నిరుపేదలకు కనీస వసతులు అందుబాటులో లేవన్నారు. బీడు బడిన మిగులు భూములను ప్రభుత్వం పేదలకు వంచాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, మండల కార్యదర్శి మొగులోజు శారధ, మండల అధ్యక్షుడు పసునూటి స్వామి, పోగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE 1st ADDI SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI COURT COMPLEX, AT MALKAJGIRI**

**O.S.No.1764 OF 2017**

BETWEEN:
Indian Overseas Bank
ECIL X Road Branch, Kamalanagar
Hyderabad. ...PLAINTIFF
AND
M/s.Sree S.R.Motors and 3 Others
...DEFENDANTS

To,
1. M/s.Sree S.R.Motors, Plot No.5, West Gandhi Nagar, Nagarm Post, Hyderabad, Telangna-500 083, represented by its Managing Partner Mr.Chedipaka Shivakumar
2.Sri Chedipaka Shivakumar, Age: 27 years, Occ: Business, R/o. H.No.6-1-113/22, Vikram Colony, 45, Mahabubabad (Urban), Warangal 534302, Telangana State
3. Sri Pasunuru Srikantbabu, S/o. P.Sreeramulu, Aged about: 46 years, Occ: Business, R/o. Plot No.130, R.No.03, Telephone City, Rmakrishnapuram, Hyderabad-500 056, Telangana Sate.
4. Sri Panugotu Ramesh, S/o. P.Krishna, Aged about: 26 years, OctBusiness, R/o. 4-22, Jalalpur Village, Yavapur Thanda, Bommalaramaram Mandal, Nalgonda-508126, Telangana state. ...DEFENDANTS

Whereas the Plaintiff above named has filed the above O.S.No. 1764 of 2017 for Recovery of Money and the matter stands posted on 28/03/2023 for your appearance

You all Concerned are hereby required to appear in this court in person or by a pleader on 28/03/2023 at 10.30.a.m. failing which the matter would be deeded in your absence in accordance with law.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. M.V.S. PRASAD, K.SUBBA RAO
ADVOCATES FOR PLAINTIFF
Plot No.135/5, Street No.5, M.J.Colony,
Gayatri Nagar, Moula Ali, Hyderabad-500 040




# మావోయిస్టు భావజ్వాలాలకు ఆకర్షితులు కావద్దు

-అజ్ఞాత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

-యువత సన్మార్గంలో నడుచుకోవాలి

-కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి

-మద్దిమడుగులో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్



మహముత్తారం, మార్చి 6, ప్రభాతవార్త

మావోయిస్టులకు సహకరించ వద్దని, గ్రామంలో ఎవరైనా అజ్ఞాత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, మహముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. మావోయిస్టులు అభివృద్ధికి ఆటంకాలు తెస్తారని అలాంటి వారికి ప్రజలెవరూ కూడా సహకరించవద్దని అన్నారు. సోమవారం మహముత్తారం మండలంలోని సింగారం పరిధిలోని మద్దిమడుగు గ్రామంలో గల గుత్తికోయ ప్రజలతో మమేకమయ్యారు. కాసేపు వారి స్థితిగతులు, జీవన విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలని అందుకుగాను పరిసరాల పరిశుభ్రతతో పాటు ఇతర ఆరోగ్య సూత్రాలు పాటించాలని డిఎస్‌పి వారికి సూచించారు. పిల్లలను పాఠశాలలకు పంపి ఉన్నతులుగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. పాఠశాలకు పంపకుండా పనులకు పంపితే భవిష్యత్‌లో మీలాగే వారు కూడా అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి ఉంటుందని, కావున ప్రతి కుటుంబంలోని తమ పిల్లలను ఆరోగ్యంగా చూసుకోవడంతో పాటు వారికి విద్యను అందించే విధంగా పాఠశాలలకు పంపి ప్రయోజకులను చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఎవరైనా చదువు మధ్యలో మానేసిన పిల్లలుంటే వారికి ప్రభుత్వం హాస్టల్‌లో చేర్పించుకుంటుందని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే మాదృష్టికి తీసుకు రావాలని, సాధ్యమైనంత వరకు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. గ్రామంలో యువత మావోయిస్టు భావ వ్యాప్తికి ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. నిషేధిత మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పెంచి పెద్ద చేశారని, వారి ఆశయాలకు అనుగుణంగా సన్మార్గంలో పయనించి వారికి మంచి పేరు తీసుకురావాలని యువతకు సూచించారు. అడవుల్లో తలదాచుకుంటున్న మావోయిస్టులు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. కావున యువత అలాంటి భావవ్యాప్తికి ఆకర్షితులు కాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం సింగారం గ్రామంలో ఆకస్మికంగా వాహన తనిఖీలను చేపట్టి వారి వద్ద నుండి వివరాలను సేకరించారు. ఈకార్యక్రమంలో డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డితో పాటు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, మహముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్, సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శం పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు

-కొనసాగుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

-సంతృప్తి చెందుతున్న విద్యార్థినీ, విద్యార్థులు

కాటారం, మార్చి 6, ప్రభాతవార్త




అందరికీ ఆదర్శంగా పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు ఉన్నాయని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండగొర్ల వెంకటస్వామి అన్నారు. గత 20రోజుల పైబడి ప్రభుత్వ జూనియర్ కళశాల, ప్రభుత్వ ఐటిఐ కళశాలల విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని నిర్వహిస్తున్నారు. కాగా ప్రతి రోజు భోజనాన్ని పరిశీలించేందుకు బిఆర్ఎస్ నాయకులు క్షేత్ర స్థాయిలో వచ్చి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడంతో పాటు భోజనం వివరాలను అడిగి తెలుసుకుంటూ నేరుగా వారే వడ్డన చేస్తున్నారు. దీంతో విద్యార్థుల నుండి రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారని తెలుపడంతో వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు వేసవి కాలంలో ఆకలితో ఉండొద్దనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ ఆలోచన చేసి విద్యార్థుల కోసం ఎంత ఖర్చయిన సరే అని ముందుకు వచ్చి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్విరామంగా భోజన కార్యక్రమాన్ని అందిస్తుండడం పట్ల వారికి విద్యార్థులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జాడీ శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

-సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

పలిమెల, మార్చి 6, ప్రభాతవార్త



మండలంలోని పంకెన గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సుమారు 20మంది ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు దందేర రాజేందర్, గుండెబోయిన వెంకటస్వామి, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 6 :

తునికాకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్-ప్రజాపంథా) పార్టీ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా సోమవారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తునికాకు మోడెం నరికివేత పనులు వేగవంతం చేయాలని, 50ఆకుల కట్టకు రూ.5ల ధర నిర్ణయించాలని, 2017 నుంచి పెండింగ్ బోనస్‌లు కల్లాల్లోనే చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆపార్టీ మండల కార్యదర్శి ఎండీ.గౌస్ తెలిపారు. రామకృష్ణ, సునీత, నర్సింహులు, సారయ్య పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 6 :



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మణుగూరు మండలం చెరువుముందు సింగారం గ్రామానికి చెందిన ఇ.సూరయ్యకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60వేల నగదు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుగనులపై హోలీ సంబరాలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 6 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని బొగ్గుగనులపై ఉద్యోగులు సోమవారం ముందస్తుగానే హోలీ సంబరాలు జరుపు కున్నారు. కొండాపురం భూగర్భగనిలో ఉద్యోగులు రంగులు జల్లుకొని హోలీ శుభా కాంక్షలు తెలుపు కున్నారు. టీబీజీకేఎస్ పిట్ సెక్రెటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు, సురేష్, రంగయ్య, శివప్రసాద్, జహీర్, ప్రేమ్, శ్రీను, రత్నం, వెంకటేష్, ఫణి, రమేష్, పవన్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గీతా కార్మికుని కుటుంబానికి రూ.15వేల చెక్కు అందజేత

చిట్యాల, మార్చి 6, ప్రభాతవార్త



తాటిచెట్టుపై నుండి పడి గాయాల భారిన పడ్డ గీతా కార్మికుడు పోశాల భద్రయ్యకు మంజూరైన రూ.15వేల విలువ గల చెక్కును బాధిత కుటుంబానికి సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి గోపి గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ అధికారి క్రాంతి కిరణ్‌ల చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన పోశాల భద్రయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తాడి కార్పోరేషన్ నుండి ప్రభుత్వ సహాయం క్రింద రూ.15వేలు మంజూరు చేశారు. మంజూరైన చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో గడ్డం సదానాందం గౌడ్, ఏరుకొండ తిరుపతి గౌడ్, కరే అశోక్ రెడ్డి, నంది కొండ రవీందర్ రెడ్డి, మామిండ్ల సాయిలు, పోశాల రమేష్, తడుక సుధాకర్, ఏరుకొండ ఐలయ్య, మార్క కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ రానున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

పర్వతగిరి, మార్చి 6, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఎనుగల్‌కు మంత్రి కేటీఆర్ రానున్న సందర్భంగా అక్కడ హెలి ప్యాడ్, సభా స్థలం, పార్కింగ్ ప్లేస్‌లను,ఇతర ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేష్ పరిశీలించారు. అక్కడ చేయాల్సిన ఏర్పాట్లను అధికారులతో చర్చించిన మంత్రి.ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేయనున్న మహిళలకు క్యాన్సర్ స్కీనింగ్ శిబిరాన్ని కేటీఆర్ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ



రోజు ప్రారంభిస్తారు.ఈ స్క్రీనింగ్‌ని మహిళలు ఉపయోగించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి, బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే రమేష్‌లు కోరారు.

# బిజెపిని భలోపేతం చేయడమే లక్ష్యం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పోలింగ్ బూత్‌ల వారిగే పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ సశక్తీకరణ్ అభియాన్ వర్క్‌షాప్‌లో జిల్లా ఇంచార్జి నియోజకవర్గ ప్రభరి డా.వి.మురళీధర్‌గౌడ్ అన్నారు. బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతిరావుపద్మ గారి అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వాహణ పాల్గొన్న మాజీ మేయర్ డా.టీ రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు రాష్ట్ర నాయకులు పులి సర్రోత్తంరెడ్డి, దొంతి దేవేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, 52వ డివిజన్ కార్పొరేటర్ చాడ స్వాతి, జిల్లా పదాదికారులు, డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జిలు, శక్తి కేంద్ర



ఇంచార్జిలు, సహ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు. ప్రజాగోస- బిజెపి భరోసాలో భాగంగా నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు దిగ్విజయవంతంగా కావడంతో బిజెపి రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో పోలింగ్ బూతుల వారీగా పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేసే విధంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ నెల 12 నుండి 20 వరకు పోలింగ్ బూత్‌ల వారిగా బూత్ స్వశక్తికరణ్ అభియాన్ పేరిట సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా హనుమకొండ హంట్ రోడ్డులోని వేద బంక్వేట్ హాల్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ స్వశక్తికీరణ్ అభియాన్, రాష్ట్రపతి ప్రసంగంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.మురళీధర్‌గౌడ్ చేపట్టాల్సిన కార్యచరణపై పలు సూచనలు ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు.

# సమన్యల పరిష్కారానికి కృషి చేయాలి: కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సమస్యల పరిష్కారానికి సత్వరమే సిబ్బంది కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులపై సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వాసుచంద్ర, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, కలెక్టర్ ఏవో కిరణ్, ప్రకాష్, డీపీవో జగదీశ్వర్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డీఎండబ్ల్యూవో



శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, జీఎం ఇండ్రస్ట్రీస్ హరిప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, డీడబ్ల్యూవో సబితా, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే అరూరి

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

పర్వతగిరి, మార్చి 6, ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పర్వతగిరి జేఆర్‌ఆర్ గార్డెన్స్, వర్ధన్నపేట లక్ష్మీ గార్డెన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన సంక్రాంతి సంబరాలు, పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులకు, అన్ని శాఖ మహిళా అధికారులకు, సిబ్బందికి ఎమ్మెల్యే



ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా గౌరవించినప్పుడే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మనకు వారసత్వంగా వచ్చిన పితృస్వామిక భావజాలం మూలంగా ఆడపిల్లలు, మహిళలు తీవ్రమైన వివక్షతకు గురికాబడుతున్నారని ఇది మన సమాజానికి బిడ్డల భవిష్యత్‌కు ఎంత మాత్రం మంచిది కాదని తెలిపారు. పుట్టుక అనేది ఎవరు తమకు తాము నిర్ణయించుకునేది కాదు. కాబట్టి స్త్రీ, పురుష వివక్ష, కుల వివక్ష అనేది ఖండించాల్సిందేనని, ఏ సమాజంలో ఐతే స్త్రీలు గౌరవించబడుతారో ఆ సమాజం నాగరికంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.




# పేదింటి ఆడబిడ్డలకు భరోసా కళ్యాణలక్ష్మీ

## - ఎంపిపి జినుగు అనిమిరెడ్డి

రాయపర్తి, మార్చి 6, ప్రభాతవార్త



పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి కొండంత భరోసానిస్తుందని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని కొత్తూరు, మహబూబ్‌నగర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ పిల్లలకు పెండ్లికి పెద్దన్నగా సీఎం కేసిఆర్ ప్రభుత్వం ద్వారా కట్నంగా లక్ష నూట పదహారు రూపాయలు ఆడబిడ్డలకు ఇస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బరోసా మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్‌లు గాదె హేమలత, రవీందర్‌రెడ్డి, కందికట్ల స్వామి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, కొత్తూరు ఎంపిటిసి కందికట్ల రాధమ్మ రాజయ్య, నాయకులు, బద్దం రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

రాయపర్తి, మార్చి 6, ప్రభాతవార్త



రాయపర్తి మండలంలోని పెరికేడు జడ్పిహెచ్‌ఎస్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వర్తించారు. ప్రధానోపాధ్యాయులుగా ఎం.సుధీర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా బి.రాధిక, మండల విద్యాశాఖ అధికారిగా బీ.రవీందర్‌లు వ్యవహరించారు. మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు సమ్మయ్య, శ్యామ్‌సుందర్, గోవర్ధన్, కుమారస్వామి, రమేష్, రాధ, మహేశ్వర్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తిలో కొండచిలువ కలకలం

రాయపర్తి, మార్చి 6, ప్రభాతవార్త



రాయపర్తి మండల కేంద్రంలోని పోలాలకు అనుకొని ఉన్న కెనాల్‌లో సోమవారం స్థానికంగా కొండ చిలువలు స్థానికంగా కలవరం రేపింది. మండల కేంద్రం సమీపంలోని ఎన్సారెస్పి మినీ కెనాల్‌లో కొండ చిలువలు సంచరిస్తున్నట్లు రైతులు గుర్తించి స్థానిక సర్పంచ్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్ ఆధ్వర్యంలో కెనాల్‌లో ఉన్న కొండ చిలువలను జేసిబి సహాయంతో బయటకు తీసి కలసి పట్టుకొని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. కొండచిలువలను చూడడానికి స్థానికులు భారీగా తరళివచ్చారు.

# నియోజకవర్గ రైతులకు సబ్సిడీపై కరెంట్ మోటర్ల పంపిణీ



నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గ రైతులకు సబ్సిడీపై కరెంట్ మోటర్లను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు. మొత్తం సబ్సిడీ రూ.7.51 కోట్లతో 5010 యూనిట్లు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు నర్సంపేట రైతులకు 2589 మోటర్లను పంపిణీ చేశారు. సోమవారం క్యాంపు కార్యాలయం వేదికగా 250 సబ్సిడీ (సిఆర్ఐ కంపెనీ) కరెంట్ మోటర్లను పంపిణీ చేశారు. మిగిలిన ధరఖాస్తు దారులకు త్వరలో సబ్సీడీ మోటర్లు అందనున్నాయి. త్వరలోనే నర్సంపేట నియోజకవర్గంలో ప్రత్యేక పైలెట్ ప్రాజెక్ట్ కింద పివిసి పైపులు సబ్సిడీ పథకం రానున్నవి అని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యుత్తమ నాణ్యత కలిగిన సిఆర్ఐ కంపెనీకి చెందిన మోటర్లను సబ్సిడీపై అందించి రైతు ఆర్థికాభివృద్ధికి అన్ని విధాలా అండగా నిలుస్తూ, అనేక రకాల పైలెట్ ప్రాజెక్టులకు నర్సంపేట వేదికైందని అని అన్నారు. ఈ ప్రాంత వ్యవసాయాభివృద్ధే లక్ష్యంగా చేసిన నిర్విరామ కృషికి ఫలితంగా సాధించిన ప్రగతికి పెరిగిన సాగు విస్తీర్ణమే కొలమానం అని అన్నారు. పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందించి, లక్ష మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం చేపట్టి కొత్త వరవడిగా, నూతనోత్సాహంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నామని అన్నారు. రైతు పక్షాన ఏనాడు కనీసం ఆలోచన చేయని వ్యక్తులు నేడు ప్రభుత్వాన్ని విమర్శ చేయడం కేవలం ఎన్నికల స్టంట్ తప్పా మరొకటి లేదని అన్నారు. రైతుల విషయంలో రాజకీయాలు చేసే పార్టీ కాదూ మా బిఆర్ఎస్ పార్టీ. రైతులందరిని ఒక కుటుంబం గా చూసి వేరే పార్టీలో పనిచేసే రైతలకు కూడా ఈ 50 శాతం సబ్సిడీ వ్యవసాయ విద్యుత్ మోటర్‌లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే ప్రత్యేక పైలెట్ ప్రాజెక్ట్ కింద పివిసి పైపుల సబ్సీడీ పథకం నర్సంపేట నియోజకవర్గంలో తీసుకవస్తామనీ అన్నారు. నియోజకవర్గంలో వ్యవసాయానికి ఎలాంటి డోక లేకుండా ప్రణాళికాబద్దంగా ముందుకుపోతున్నామని అన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ, సంక్షేమాన్ని ప్రతీ ఒక్కరికీ చేర్చే క్రమంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వర్యులు అండ్ వ్యవసాయ శాఖా మాత్యులు, అధికారుల సహకారంతో అనేక పథకాల రూపకల్పనతో ముందుకు సాగుతున్నామనీ అన్నారు. నాణ్యమైన 24 గంటల కరెంట్ అందించే క్రమాన్ని ప్రశంసించకపోగా, కొద్దిసేపు అంతరాయం కలిగిన సాకుగా చూపించి విమర్శలు చేయడం తగదు. ఆపదలో అందుబాటులో లేకుండా ఓట్లప్పుడు మేలుకొని కపట ప్రేమలు చూపించే వారి పట్ల మోసపోయేందుకు ప్రజలు సిద్దంగా లేరు అని అన్నారు. పాలనాదక్షతలో ఎవరు సమర్ధులో తేలిపోయింది. ఛౌకబారు విమర్శలు చేసి ప్రజల్లో చులకనయ్యే వారు ఆత్మవిమర్శ చేసుకొండనీ అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయకపోవడం, రైతు వ్యతిరేకచట్టాలతో ఇబ్బందులకు గురిచేసి, రాష్ట్రానికి రావాల్సిన నిధులను తొక్కిపట్టడం లాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ ప్రాంత రైతుల మేలు కొరకు మరింత కృషి చేస్తాం. వారి సంక్షేమమే మాకు ప్రధాన లక్ష్యమనీ ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పిఏసీఎస్ ఛైర్మన్లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, హార్టీ కల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద ఫాసిజం దేశ ప్రజల ఐక్యతకు ప్రమాదకరం



నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త

భారతదేశంలో రోజురోజుకు పెరుగుతున్న ఫాసిస్టు ప్రమాదాన్ని ప్రజలకు అర్ధం చేయించడంలో భాగంగా సిపిఐ(ఎం ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మార్చి 10న వివిధ మేధావులను ఆహ్వానించి రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి చంద్రన్న అన్నారు. సోమవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మతోన్మాద ఫాసిస్టు చర్యలను వ్యతిరేకిస్తూ నిర్వహించే రాష్ట్ర సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి, ప్రజల ఐక్యతకు, మతోన్మాద ఫాసిజం ప్రధాన అడ్డంకిగా మారుతున్నదని, దేశ లౌకిక వ్యవస్థకు మతోన్మాదం ప్రమాదకరంగా మారుతున్నదని, భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా మతోన్మాదులు పెట్రేగి పోతున్నారని, కులం, మతం లేని సమాజం కోసం దేశ పౌరులు విప్లవోద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి మతోన్మాద ఫాసిజం వలన జరగబోవు ప్రమాదాలను ఎదుర్కోవడానికి సిపిఐఎం.ఎల్ ప్రజా పంథా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ప్రారంభోపన్యాసం సెంట్రల్ యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. హరగోపాల్, భారతదేశంలో ప్యాసిజం ఆర్థిక రాజకీయ కారణాలు అనే అంశంపై వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్ అలాగే భారత రాజ్యాంగం ఫెడరలిజం పౌర సంస్థలపై దాడులు ఆంధ్రజ్యోతి సంపాదకులు కే.శ్రీనివాస్, విద్య సాంస్కృతిక రంగం ఫాసిజం విద్య హక్కుల వేదిక జాతీయనాయకులు రమేష్ పట్నాయక్, ఫాసిజం మహిళలు సామాజిక విశ్లేషకులు దేవి, ఫాసిజం దళితులపై మైనార్టీలపై దాడులు రచయిత సతీష్ చందర్, ఫాసిస్టు వ్యతిరేక పోరాటాలు మన కర్తవ్యం ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తదితరులు ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజా పంథా జిల్లా నాయకులు చిర్ర సూరి, మాడ అశోక్, అడ్డూరి రాజు, కోడెం సారంగం, కందిక రమేష్, సొరపు ఎల్లన్న, చొప్పరి నరసింహస్వామి, దార లింగన్న, కత్తుల కొమురయ్య, మనోహర చారి, రాజేందర్, జవహర్‌లాల్, మనోహర చారి, అల్లం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీతి మృతికి కారకులను కఠినంగ శిక్షించాలి




దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త

డాక్టర్ ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని పీవోడబ్ల్యు సంఘటన రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సోమవారం కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా సంస్థల్లో జరుగుతున్న ర్యాగింగ్ బూతాన్ని వెంటనే అరికట్టాలన్నారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజిలో పీజీ అనస్తీషియా మొదటి సంవత్సరం చదువుతున్న డాక్టర్ ప్రీతి సీనియర్ విద్యార్థి సైఫ్ చేసిన ర్యాగింగ్ బూతానికి భలైపోయిందని అతనిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాసంస్థల్లో సీనియర్లు చేస్తు ర్యాగింగ్ వల్ల జూనియర్ విద్యార్థులు బలైపోతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. మెడికల్ కాలేజిల్లో సీనియర్ మెడికో సైన్స్ చేసిన ర్యాగింగ్ వేదింపులకు తట్టుకోలేక ప్రీతి విషపు ఇంజెక్షన్ వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి మరణించడం జరిగిందన్నారు. ర్యాగింగ్‌లను అరికట్టడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. నర్సంపేటలో ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న రక్షిత అనే విద్యార్థిని సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ బూతానికి భలైపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకురాలు మేక సుజాత, కూనూరి శోభ, బక్కతట్ల శోభ, కొలువుల రాధిక, మాధవి, వనక్క, రాధిక, తదితరులు పాల్గొన్నారు.




## బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ వర్క్‌షాపు ప్రారంభించిన బిజెపి



నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త

బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ వర్కుషాపు భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ వర్క్‌షాపు కార్యక్రమానికి సోమవారం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ప్రస్తుత ములుగు జిల్లా ఇన్చార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విచ్చేసి మరియు బిజెపి రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలు మాట్లాడుతూ ఇంటింటా బీజేపీ గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా బూత్ స్వశక్తి కరణ్ అభియాన్‌లో భాగంగా సోమవారం బూత్ మరియు శక్తి కేంద్ర ఇన్చార్జిల యొక్క కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. బూత్ స్వశక్తికరన్ ప్రతి బూత్‌కు విస్తారకులు ఏర్పాటు చేసి వాళ్ళ ద్వారా బూత్ కమిటీల పటిష్టం కోసం అదేవిధంగా రానున్న ఎన్నికలలో బిజెపి అధికారంలోకి తీసుకురావడం లక్ష్యంగా వీరు పని చేస్తారువీరు పార్టీ ప్రతిష్ట బూత్ కమిటీల ఏర్పాటు శక్తి కేంద్రాల నిర్మాణం పార్టీలో కొత్తగా చేరికలు పార్టీని నియోజకవర్గస్థాయిలో బలమైన శక్తిగా నిర్మాణం చేయడమే లక్ష్యంగా పనిచేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, వరంగల్ జిల్లా నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహరాములు, మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజినిభారతి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి ఉమాదేవి, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, ప్రధాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఔషద విజ్ఞాన దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త

స్థానిక ముగ్ధుపురంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలో సోమవారం జాతీయ ఔషద విజ్ఞాన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని కళాశాల జాతీయ సేవా పథకం ఇంచార్జి శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీవీఆర్ నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆపత్కాల పరిస్థితులు, పలు అనారోగ్య సమస్యలపై వారికి వివరించారు. ముఖ్యంగా గుండె జబ్బుల వ్యాప్తి వాటిని ఎలా ఎదుర్కోవాలో వంటి అనేక విషయాలపై విద్యార్థులు సీవిఆర్ ప్రయోగాల ద్వారా ప్రదర్శించారు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు యువతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. రోజువారి దైనందిన జీవితంలో వచ్చే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ముఖ్యంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మానసిక ప్రశాంతత, శారీరక శ్రమపై దృష్టి పెట్టాలన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తులకు సీపీఆర్ విధానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు డా.వాసుదేవమూర్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అశ్విన్‌కుమార్, అధ్యాపకురాలు నిషాద్‌ఫాతిమ, స్మిత తదితరులు పాల్గొన్నారు.

# మహా జాతరకు ముస్తాబైన శ్రీ నాగులమ్మ దేవాలయం

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండలం వాగొడు గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపురం గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ దేవాలయంలో ఐదు రోజుల పాటు జరిగే మహా జాతరకు సర్వాంగ సుందరంగా దేవాలయం ముస్తాబయింది. కళ్ళు మిరమెట్లు, గొలిపేటట్లు విద్యుత్ కాంతులతో, పచ్చని తోరణాలతో, చలువ పందిళ్ళతో, ఆదివాసి కళ రూపాలు ఉట్టిపడేలా ముగ్గలతో సుందరంగా అలంకిరంచారు. ప్రతి రెండేళ్లకోకసారి పాల్గుణ శుద్ధ పౌర్మి ఉన్న వారంలో ఈ మహాజాతరను ఆదివాసీలు సాంప్రదాయబద్దంగా గిరిజన పూజారులు, వడ్డెలు ఘనంగా నిర్వహిస్తారు. నాగులమ్మ జాతర ప్రకృతితో ముడిపడి ఉంటుందని అందులో భాగంగా పంచభూతాలైన గాలి, ఆకాశం, నీరు, భూమి, అగ్నికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆదివాసీ పూజారులు తెలిపారు. ఈ జాతరకు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల నుండే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీష్‌గఢ్ రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు అని, ఆలయ కమిటీ వారు తెలిపారు. జాతరలో భాగంగా 7న మండె మెలుగు పండగ నుండి ప్రారంభమై 11న అమ్మవార్ల వన ప్రవేశంతో ముగుస్తుందని, 8న సడాలమ్మ యెర్రెట్ల గుట్ట నుండి ఆదివాసీ సాంప్రదాయబద్ధంగా తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలో ఉన్న సడాలమ్మ గద్దెల మీద ప్రతిష్టిస్తారని, 9న గురువారం నిండు పండుగగా ఆదివాసీలు పిలుస్తారు. అదే రోజున గండోర్ం గుట్ట నుండి ఆదివాసీ సాంప్రదాయబద్ధంగా పూజారులు పూజాలు చేసి మణి రూపంలో ఉన్న శ్రీ నాగులమ్మ అమ్మవారిని డోలు వాయిద్యాల నడుమ పూజారులు, వడ్డెలు తీసుకువచ్చి రాజుపేట సెంటర్ నందు, అదే సమయంల పాలమాకు వాగె వద్ద ఉన్న



వనదేవత(కంకవనం)ను పూజారులు తీసుకువచ్చి ఎదుర్కోలు జరుపుతారని, అనంతరం నాగు లమ్మ అమ్మవారిని చుంచుపల్లి వద్ద ఉన్న గోదావరి దగ్గర గంగాస్నా నాలు నిర్వహించి, శ్రీ నాగులమ్మ అమ్మవారిని ఆలయం వద్ద ప్రతిష్టిస్తారని, అనంతరం రాతఇ 11:45 నిమిషాలకు శ్రీ నాగులమ్మ అమ్మవారికి పగిడిద్ద రాజులకు కళ్యాణాన్ని ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహించి శ్రీ నాగులమ్మకు పెద్దపట్నం వేసి అమ్మవారి ఉపాసకులు రామకృష్ణ స్వామి రాత్రి, ఒంటిగంట నుండి అగ్ని గుండాలలో నడవడం జరుగుతుందని, 10న అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు, 11న అమ్మవారిని తిరిగి వన ప్రవేశం చేయించడతో జాతర ముగుస్తుందని ఆలయ పూజారి బాడిశ రామకృష్ణ తెలిపారు. ఈ జాతర ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలు, మంచినీటి వసతిని ఏర్పాట్లు చేసినట్లు, బ్రహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన రోడ్ క్రాస్‌ను మూసివేయాలి

**-గోవిందరావుపేట మండల ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** 163వ జాతీయ రహదారిపై పసర పెట్రోల్ బంక్ ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన రోడ్ క్రాసింగ్ పాయింట్‌ను వెంటనే మూసివేయాలని ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ హెచ్ అధికారులకు లేఖ రాశారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. మండలంలోని పసర పెట్రోల్ బంక్ ఏరియాలో ఏర్పాటు చేసిన రోడ్ క్రాసింగ్ పాయింట్ సక్రమంగా లేకపోవడం వల్ల తరుచూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నారని అన్నారు. గత



సంవత్సరం వ్యవధిలో సుమారు 8 మంది ద్విచక్ర వాహనదారులు పసర పెట్రోల్ బంక్ యూటర్న్ ప్రదేశంల వాహన ప్రమాదంలో మృతి చెందడం జరిగిందని అన్నారు. ఎన్నోసార్లు పోలీసులతో పాటు తను కూడా ప్రమాదాల నివారణ కోసం సంబంధిత ప్రదేశాన్ని మూసివేయానలి సూచించడం జరిగిందన్నారు. అయినా ఏదో ఒక రూపంలో ఎప్పుడో ఒకసారి తిరిగి దానిని తెరిపించడం మళ్ళీ ప్రమాదం జరగడం ప్రాణాలు కోల్పోవడం పరిపాటిగా మారిందని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన రోడ్డు క్రాసింగ్ పాయింట్లు మూసివేయాలని 163వ జాతీయ రహదారి ఈఈకి సోమవారం ఉత్తరం రాస్తున్నట్లు తెలిపారు. విలేకరుల ముందే జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి వివరణ తీసుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకే తాను ఈ లెటర్ రాస్తున్నట్లు అవసరమైతే మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం కూడా చేస్తామని అన్నారు. మరో ప్రమాదం జరగకముందే మరో ప్రాణం పోకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# అనుమతి లేకుండా ఇసుక, మొరం, మట్టి తరలిస్తే చర్యలు తప్పవు

**-తహసిల్దార్ అల్లం రాజ్‌కుమార్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ అనుమతి లేకుండా ఇసుక మొరం మైన్స్ వంటివి తరలిస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడారు. గత కొద్ది రోజులుగా కొంతమంది జేసీబీల సహాయంతో ట్రాక్టర్ల ద్వారా ఇసుక, మోరం తరలిస్తుండడం వ్యాపార లావాదేవీలు నిర్వహించడం తమ దృష్టికి రావడం జరిగిందని అన్నారు. వెంటనే సిబ్బందితో అలర్ట్ చేసి వాటిని నివారించడం జరిగిందని తెలపారు. ఇకనైనా రెవెన్యూ అనుమతులు లేకుండా ఎలాంటి మొరము ఇసుక మట్టిని తరలించరాదని అన్నారు. ఒక రైతు తన సొంత రెవెన్యూ పట్టా ఉన్న భూమిలోని ఇసుక కానీ, మొరం కానీ, మట్టి కానీ తరలించాలంటే తప్పనిసరిగా ముందుగా రెవెన్యూ అనుమతులు పొందాలని అన్నారు. అనుమతి పొందిన తర్వాత తరలించే మొరం కానీ, ఇసుక కానీ, మట్టి కానీ తన సొంత పనులకు మాత్రమే వినియోగించుకోవానలి వ్యాపారానికి వినియోగించుకోకూడదని వ్యాపారంగా పాల్పడట్టు తెలిస్తే అతని అనుమతి పత్రాన్ని రద్దు చేయడంతో పాటు చట్టరీత్యా చర్యలు చేపడతామని అన్నారు. వ్యాపారపరంగా మట్టి, మొరం, ఇసుక తరలించిన వాహనాలను కూడా సీజ్ చేయడం జరుగుతుందని ప్రభుత్వం నిబందనల ప్రకారం ఫైన్ విధించడం



జరుగుతుందని అన్నారు. ఈ విషయముపై బుధవారం వాహన యజమానులు సంబంధిత రైతులతో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సీమంతం కార్యక్రమం

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** ఏటూరునాగారం మండల కోయగూడ ఎల్లాపూర్ గ్రామ పంచాయతీలోని లాంబాడి తండా అంగన్వాడీ సెంటర్‌లో బద్ది రామదేవి యొక్క సీమంతం కార్యక్రమం అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి చాలా ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ గార దేవి, భారతి, ఆయాలు, పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మహిళ సాధికారిక సాధన దిశగా పయనించాలి

**-ములుగు జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు, ఎన్‌టియు, ఏళ్ల మధుసూదన్, శిరీష, సతీష్ కుమార్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మహిళ సాధికారిక సాధన దిశగా ముందుకు పయనించాలని ఎన్‌టియు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మధుసూదన్, శిరీష, సతీష్‌కుమార్‌లు అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఎస్‌టియు గోవిందరావుపేట శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మధుసూదన్ శిరీష, కుమార్‌లు హాజరై మాట్లాడారు. ముందుగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో, పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాని, సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చు కోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి చాటి చెబుతూ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య, మండల శాఖ అధ్యక్షుడు జన్ను, సామ్సన్ స్పెషల్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకున్న నిత్యనిర్మలా నంద యాత్ర యోగేశ్వర స్వామి సిద్దాంతి

**ములుగు రూరల్ ప్రభాతవార్త:**



ఉదయం 10:45 గంటలకు హైదరాబాద్(సికింద్రాబాద్) హరిహర కళాభవనంలో సి.వి.రామన్ అకాడమీ శ్రీకృష్ణ చాముండేశ్వరి సేవా సంస్థ రుద్రాక్ష వైభవపీఠం నుండి శోభకృత్ సంవత్సర ఉగాది పురస్కారం స్వర్ణ కంకణ అవార్డు ప్రథమ బహుమతి ములుగు జిల్లాలోని మల్లంపల్లి వాస్తవ్యులైన నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వరస్వామి సిద్ధాంతికి ప్రముఖ సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా ఘంటా కంకణం, పూల కిరీటం, ప్రశంస పత్రం, జ్యోతిర్వాస్తాగమ వైద్య విద్యాన్ బిరుదుతో శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వందలాది వేద పండితులు, వాస్తు పండితులు, జ్యోతిష పండితులు, కూచిపూడి భరతనాట్యం అన్ని రంగాల వారు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్,ప్రభాతవార్త:**
ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు గ్రీవెన్స్ సెల్‌లో 120 ధరఖాస్తులు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మల్యాల గ్రామం రేగడితండాకు చెందిన బానోత్ రాంజీ సర్వే నెం. 402బైఅబై2, 402బైఆబై 2లలోని 12.20 ఎకరాల తన భూమి గతంలో వివాదంలో ఉండి ఇప్పుడు కోర్టులో తనకు అనుకూలంగా తీర్పు వెలుబడినందున తనకు పట్టాపాస్‌బుక్ ఇప్పించాలని ధరఖాస్తులో కోరారు. టిడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు పట్టణంలో ఉన్న కిరాణదుకాణాలల్లో కల్తీ టీఫౌడర్ విక్రయిస్తున్నారని, హోటల్స్, బేకరీ, టిఫిన్ హోటల్స్‌లలో నాణ్యత పాటించకుండా ఉండడం వలన ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని వెంటనే తనిఖీలు నిర్వహించి షాపు యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామశివారు సత్యతండాకు చెందిన బానోత్ చరణ్ జార్ఖండ్ రాష్ట్రంలోని ఐఐటిలో సెలెక్ట్ అయ్యాడని తనది బీద కుటుంబం అయినందున తన పైచదువులకు ల్యాప్‌టాప్ ఎంతో అవసరం అని తనకు ల్యాప్‌టాప్ ఇప్పించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అభిలాషఅభినవ్, డేవిడ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ‘గిరిజనుల’ కొంగు బంగారం కొమ్మాల

## మంగళవారం నుంచి జాతర

**దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త**
గిరిజనుల ఆరాధ్యదైవమైన కొమ్మాల నర్సింహస్వామి జాతర మంగళవారం నుంచి ప్రారంభం కావడంతో నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాల గిరిజన తండావాసులు నర్సింహస్వామికి మొక్కులు తీర్చడానికి బయలుదేరి వెలుతారు. గిరిజన భక్తులకు ఆరాధ్య దైవమైన విలసిల్లుతున్నది. జిల్లా దేవస్థానాల్లో ఒకటైనా కొమ్మాల నర్సింహస్వామి జన్మస్థలం మండలంలోని తిమ్మంపేట అని పూర్వికులు చెబుతారు. ఈ గ్రామం నడిబొడ్డున పురాతనమైన ఒక బురుజు ఉంది. దాని పక్కన రాతి విగ్రహ రూపంలో ఉన్న విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. ఈ విగ్రహాన్ని దైవంగా భావించిన తిమ్మంపేట వాసులు గుడి కట్టించారు. దీంతో చుట్టు పక్కల గ్రామాల వారు ప్రతి సంవత్సరం హోలి పర్మదినాన్ని పురస్కరించుకొని పూజలు నిర్వహించేవారు. రజక వృత్తిదారులు ఇంటింటికి తిరిగి పోగు చేసిన బట్టలు మూటలను గుడిముందు పెట్టే వారు అది గమణించిన నర్సింహస్వామి తనకు అపవిత్రత కలుగుతుందని భంగపడి అక్కడి నుంచి మూడు అడుగుల్లో కొమ్మాల గుట్టపైకి వెళ్లి వెలిశాడన్నారు. తిమ్మంపేట శివారులో గల మూల బండపై ఒక అడుగు రేకంపల్లి గ్రామ సమీపంలోని దొంగ చింత చెట్టువద్ద మరో అడుగు వేసి మూడో అడుగును




కొమ్మాల గ్రామ సమీపంలోని రాతికొండపై వేసి వెలిశాడని పూర్తికులు చెబుతారు. జాతరకు తిమ్మంపేట గ్రామస్తులతో పాటు శివారులో గల నారాయణతండా గిరిజనులు ప్రభ బండ్లతో వచ్చి మొదట తిమ్మంపేటలో నర్సింహస్వామి గుడి చుట్టు కొమ్మాల నర్సింహస్వామి గోవిందా అంటూ మూడు సార్లు ప్రదిక్షణలు చేసి కొమ్మాలకు బయల్దేరుతారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాల్లో భాగంగా గుడి పక్కన బురుజు వద్ద గొర్రెపోతును బలిఇచ్చి ఆలయం ముందు జమ్మిచెట్టుపెట్టి పూజారులు పూజలు చేస్తారు. ఇలా తిమ్మంపేటలో వెలసి కొమ్మాల గుట్టపై వెలిసిన నర్సింహస్వామికి మొదట తిమ్మంపేటలో మొక్కులు తీర్చుకుంటారు.


# వ్యవసాయ శాఖలో చీడపురుగులు

## ఫర్టిలైజర్ యాజమానులతో అధికారులు కుమ్మక్కైనా ?

## నకిలీ బిల్లులతో ఎరువుల అమ్మకాలు









**తొర్రూరు రూరల్, మార్చి 06, ప్రభాతవార్త**
సమాజంలో ఎవరైనా సరే ఆరుగాలం పండించి దేశానికి అన్నంపెట్టే రైతులనే మోసం చేస్తుంటారు. అందులో ముఖ్యంగా ఎరువులు అమ్మకాలు జరిగే యజమానులు ఒక అడుగు ముందుంటారు. దానిలో భాగంగానే తొర్రూరు పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పండించే పంటలకు నాణ్యమైన ఎరువులు వెయ్యాలనే ఆశతో ఫర్టిలైజర్ దుకాణ యాజమానుల వద్దకు వచ్చి పంటకు కావాల్సిన ఎరువును కొనుగోలు చేస్తారు. ప్రభుత్వం నిర్ణయించే ధరలకు విక్రయాలు జరుపకుండా వ్యవసాయ శాఖ అధికారుల కనుసైగల్లో నిర్ణయించిన ధరలకు విక్రయాలు జరుపుతున్నారు. ఈ అక్రమాలపై అనేకసార్లు సంబందిత వ్యవసాయ అధికారులకు రైతులు విన్నవించినా తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాలను తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. వ్యవసాయశాఖ నిబందనల ప్రకారం ఎరువుల దుకాణంలో ఏ ఎరువుకు ఎంత ధర అనే నివేదిక బోర్డును ఏర్పాటు చేయాలి అంతేకాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని అర్హతలు ఉన్న రశీదులలో ధరలను వేసి రైతుకు ఇవ్వాలి. అలా కాకుండా ఎరువుల దుకాణాల యాజమాన్యం ఎలాంటి అర్హతలేని నకిలీ రశీదులను బిల్లుబుక్కులుగా చూపించి రైతుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా అధికమొత్తంలో వసూలు చేస్తూ దోపిడిలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎరువుల దుకాణంలో ఎరువులు నిల్వ ఉన్నప్పటికీ రైతుకు కావాల్సిన ఎరువు లేదంటూ ఒకవేళ కావాలంటే కొంచెం ధర ఎక్కువ అవుతుందని అలా అయితేనే ఇస్తామని లేకుంటే లేదు అని రైతుకు భయం కలిగించే మాటలు చెప్పి అధిక ధరలకు అమ్మకాలు జరుపుతున్నారని వాపోతున్నారు. గతంలో పలుమార్లు వ్యవసాయశాఖ అధికారులకు చెపితే మీకు తెలువంది ఈ సమాజంలో ఏదైనా ఉందా మీకు పర్సనల్‌గా కావాలంటే ఎరువు దుకాణ యజమానికి చెపుతా అక్కడకు వెళ్లి కావాల్సినంతా ఎరువు తీసుకో మరి ఎవరికి చెప్పకు అని ఇలా అనేకమంది రైతులకు స్వయాన మండలస్థాయి వ్యవసాయ అధికారులే మోసాలకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఎరువుపై అధికమొత్తంలో వసూలు చేస్తూ దుకాణదారులు మూడుపువ్వులు.. ఆరుకాయల్లాగా సంపాదిస్తూ అందులో అధికారులకు వాటాలుగా పంపకాలు జరుపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం రైతులే స్వయంగా అధికారులకు చెప్పుకుంటే ఏ ఒక్క దుకాణ యజమానిపై చర్యలు తీసుకోకపోవడం ఎంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరచి రైతులను మోసాలు చేస్తున్న దుకాణ యజమాలనులపై చర్యలు తీసుకొని ప్రతి దుకాణం ఎదుట ఎరువుల ధరలపట్టికతోపాటు అదేవిధంగా నిల్వ ఉన్న ఎరువుల పట్టిక బోర్డును ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా రైతు ఎరువు కావాలని వస్తే కచ్చితంగా రైతుకు సంబందించిన ఆధార్‌నెంబర్ నమోదు చేసుకొని ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం విక్రయాలు జరుపాలి. అలాకాకుండా కొంతమంది అధికారులు ఫర్టిలైజర్ దుఖాణ యజమానులు నిర్ణయించిన అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# గిరిజనుల సమస్యలపై పలు వినతులు స్వీకరించిన పీవో



**ఏటూర్‌నాగారం,మార్చి 07, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం ఐటీడీఏ కార్యాలయంలో గిరి దర్బార్‌లో సోమవారం పలువురు గిరిజనులు వారి వారి సమస్యలపై ఐటీడీఏ పీవో అంకిత్ (ఐఏఎస్)కు వినతిపత్రాలు అందజేయడం జరిగింది. వరంగల్ జిల్లా, నర్సంపేట మండలంకు చెందిన భూక్యా రాజు తండ్రి దంత్యా నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన వాడని నేను గతంలో ఏటూర్‌నాగారం మండలం, కొత్తగూడెంలో గిరిజన కురుకులంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నానని, ఇట్టి విషయమై నేను ప్రిన్సిపల్ సెక్రటరీకి దరఖాస్తు చేసి ఉన్నానని, ఆయన ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీవో కూడా ఆదేశించడం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నాడు. నాయందు దయుంచి కొత్తగూడెం గిరిజన గురుకులంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఇప్పించచాలని కోరడం జరిగింది. అలాగే ఆదివాసీ పోరాట హక్కుల సమితి ఆధ్వర్యంలో ఆదివాసీ రైతుల వ్యవసాయ నిమిత్తం రైతులకు గిరి వికాస్ పథకం కింద బోర్లు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందన్నారు. గిరి వికాస్ పథకం డిఆర్‌డిఏ కు లాగినై ఉండటం వల్ల ఐటిడిఏలో దరఖాస్తు చేసుకుంటే అట్టి దరఖాస్తులను డిఆర్‌డిఏకు ఫార్‌వడ్ చేయడంతో దళారులు మోసం చేస్తున్నారని, డిఆర్‌డిఏ చుట్టూ రైతులు తిరగే పరిస్థితి లేక ఏమీ చేయలని పరిస్థితిలో ఉన్నారు. గిరి వికాస్ పథకం పీవో పరిధిలోకి తీసుకొచ్చి రైతులకు వ్యవసాయ బోర్లను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అదే విధంగా మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలంకు చెందిన గుగులోతు లలిత తండ్రి రాములు ఏఎన్ఎం కోర్సు పూర్తి చేశానని నా యందు దయవుంచి ఐటిడిఏ పరిధిలోని టిటి డబ్ల్యూ ఇఆర్ఎస్ బాయ్స్ నందు ఏఎన్ఎం పోస్టు ఇప్పించాలని వినతిపత్రంలో పేర్కొంది. పై సమస్యలకు పీవో స్పందిస్తూ అధికారులను ఆయా సమస్యలపై పరిశీలించి త్వరిత గతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం జీసి ప్రతాప్‌రెడ్డి, సిహెచ్ఓ రమణ, ఆర్టీకల్చర్ ఆఫీసర్ భారతి, ఎస్ఓ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హేమలత, ఐటి డిఏ మేనేజర్ శ్రీనివాస్,, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**రాయపర్తి, మార్చి 6, ప్రభాతవార్త**
మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8న తొర్రూరు మండల కేంద్రంలో నిర్వహించే కేటిఆర్ బహిరంగ సభను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ సభకు జన సమీకరణ కోసం అధికారులు, వీవోఏలు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మహిళా గ్రూపులకు సుమారు 550 కోట్లు వడ్డీ లేని రుణాల చెక్కులను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవోపిడి సంపత్‌రావు, ఎంపిడివో జి.కిషన్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, రైతు బందు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్‌రావు, ఏపిఎం అశోక్, మహిళా సమైక్య అధ్యక్షురాలు అమరావతి, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం వేడుకలు

## పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 06:**
మహిళా మణులు అన్నిరంగాల్లో రానించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా వరంగల్ టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్‌కిషన్ అధ్యక్షతన మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేంధర్ ముఖ్య అతిధిగా, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవాత్సవ్ విసిష్ట అతిగదిగా పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు గౌరవించ బడిన చోట ఇల్లు రాష్ట్ర దేశం ఎక్కడైనా సన్మార్గంలో ఉంటుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక సంక్షేమ సథకాలు ప్రవేశ పెట్టిందని మహిళల పట్ట ప్రత్యేక చట్టాలను అమలు చేస్తుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా టిఎన్జీవోస్ మహిళా ఉధ్యోగులను సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశంలో మహిళలకు సమాన హక్కులు కలిగి ఉన్నాయని, నేడు అన్నిరంగాల్లో దూసుకెల్తున్నారని భువి నుండి దివి వరకు తమ సత్తాను చాటుతున్నారని కొనియాడారు. దేశంలో తొలి ప్రదానమంత్రి ఇంధిరా దేవి, ఐపిఎస్ గా కిరణ్ బేడి, అంతరిక్ష చోదకులుగా కల్పనా చావ్లా, సమాజ సేవలో మధర్ తెరెసా, క్రీడల్లో పిటి ఉషా, సానియా మీర్జా లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఎవరికి నచ్చిన రంగాల్లో విజయం సాధించేల తమ పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విధ్యాదికారి వాసంతి, సంక్షేమ అధికారి శారద, క్రీడా అధికారి ఇంధిరా, వైధ్యాధికారి డా.వెంకట రమఫ, డా.పిల్లి రజని, మహిళా ఎధ్యోగులను ఉద్దేశించా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా ప్రధానకార్యదర్శి గాజ వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యాక్షులు రమాదేవి, సహాయకార్యదర్శి సకన్య, శ్రీజ్యోతి, త్రివేణి, సునీత నాయర్, రజిత, మేక అనిత, భవాని, బాగ్య, ఉద్యోగ సంఘం నాయకురాలు కృష్ణవేణి, రజిత, వెంకట రమణ, రాజేశ్వరి, సృజన, మాదవి, శ్రీలక్ష్మి, స్వరూప, సభద్ర, ఈసమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఎర్రగట్టు దేవస్థానానికి బీరువా వితరణ



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 06:**
గ్రేటర్ వరంగల్ మహానగరం హసన్‌పర్తి మండలం లోని ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు జరుగుతున్న క్రమలో మండలంలోని చల్ల భాగ్యలక్ష్మి వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు, తోట సంధ్యారాణి నాగరాజు దంపతులు సంయుక్తంగా ఆలయానికి బీరువా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతల లక్ష్మన్, మాజీకార్పోరేటర్ జక్కుల వెంకటేటేశ్వర్లు, ధర్మకర్తలు సృజన, శ్రవణ్, దేశని భరత్, నాయకులు నంది శ్రీనివాస్, మూల దేవెందర్, పావురాల సమ్మయ్య, కత్తెర శాల ప్రశాంత్, మానుపటి రమేశ్, గొల్లపల్లి శ్రీకాంత్, వీసం సురేంధర్ రెడ్డి, పూజారులు ఆరుట్ల శ్రీశరాచార్యులు, పార్ధచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తున్నారు

## ఎస్సైపై ప్రెస్‌మీట్ పెట్టిన భాధితులు

**వేలేరు ప్రభాతవార్త మార్చి 06:**
కుటుంబంకు సంబందించిన భూమి పంచాయితిలో పూర్వాపరాలు పరిశీలించకుండా వేలేరు ఎస్సై నవీన్ కుమార్ నిందితులకు చేయూతను ఇస్తున్నాడని మండల కేంద్రంలోని కుంట జంపరాజ కుటుంబ సభ్యులు బహరంగంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఆరోపించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మల్లికుదుర్ల గ్రామంలో ఒక ఎకరం పదిహేడు గుంటల స్థలం వారసత్వంగా వచ్చిన పొలం ఉందని ఇదే గ్రామానికి చెందిన కుంట సమ్మయ్య, భీమయ్యలు తమ భూమిని నకిలీ ధస్తావేజులు సృష్టించి అక్రమగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని అన్నారు. ఈ వ్యవహారంలో మాజీ ఎంపిపి బొజ్జ రవిందర్ కలుగ జేసుకుని పోలీసులతో కలిసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఎవరూ తమకు సహాయం చేయకుండా అడ్డుపడుతన్నాడని అన్నారు. ఈ విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా తమపైనే సమస్యను పూర్తిగా విచారించకుండా మాపైనే తిరిగి అక్రమ కేసులు పెట్టాడని ఆవేధన వ్యక్తం చేవారు. వారసత్వం భూమిని మా తాత ముత్తాతల నుండి మేమే వ్యవసాయం చేసుకుంటున్నామని అలాంటి మా భూమిపై కబ్జాదారులకు వత్తాసు పలికి ఎస్సై నవీన్ కుమార్ కేసులు పెట్టే సరికి ఏం చేయాలో అర్ధం కావడం లేదని అన్నారు. న్యాయం చేయాల్సిన పోలీస్ అధికారులు నిందితులతో చేతులు



కలిపి అమాయకులను చిత్ర హింసలకు గురి చేస్తుంటే పొలాన్ని నమ్ముకుని వ్యవసాయం చేసి బతికే మాకు ఎటుపోవాలో ఏం చేయాలో పాలుపోవడం లేదని అన్నారు. దయచేసి పోలీస్ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని విచారణ జరిపి తమ భూమిని తమకు ఇప్పించాలని వేడుకుంటున్నారు. వేలేరు ఎస్సై నవీన్ కుమార్ వివిరణ కోరగా భూమి పంచాయితీల్లో మాకు సంబంధం లేదని పొలాల దగ్గర కొట్టు కోవడం జరిగిందని విచారణ జరిపి ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఏదైన ఇబ్బందుల ఉంటే గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని లేకుంటే పోలీసులను ఆశ్రయించాలని కేసులు నయోదు చేసి కోర్టుకు పంపడం వరకే మా పరిదిలో ఉంటుందని ఎవరిపైనా వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోబోమని ఎవరిపైనా అక్రమ కేసులు పెట్టలేదంటూ వివిరణ ఇచ్చారు.

# ఎపుడూ లేనిది... ఇపుడు మీటార్లా...

## నార్లాపూర్‌లో దళిత మహిళల నిరసన



**నడికూడ,ప్రభాతవార్త:**
దళితులకు 45 ఏళ్ళ నుండి లేని మీటార్లు ఇపుడు ఎమిటని హన్మకొండ జిల్లా నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలో దళిత మహిళలు ఆందోళన చేస్తున్నారు.వారి ఇండ్లకు విద్యుత్ మీటార్లు పెట్టుకోవాలని అధికారులు చెప్పడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఏ ప్రభుత్వాలు దళితులకు మీటార్లు అని అనలేదని టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం దళితులకు మీటార్లు అని చెప్పడంతో అధికారులు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో చెరువు ఊటతో దళిత కాలనీ ఇండ్లల్లకు నీరు వచ్చి నానా ఇబ్బందులు పడుతున్నామని మా భాదలను పట్టించుకున్న వారు లేరని అన్నారు.ఇప్పటి వరకు మాకు టీఆర్ఎస్ ప్రభుత్వ చేసిందేమి లేదని వారు నిరసన వ్యక్తం చేశారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంబించిన ఎంపిపి

**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం వరికోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సాదు నిర్మల ఆద్వర్యంలో నడికూడ ఎంపిపి మచ్చ అనసూర్య కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంబించారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎం.పి.డి.ఓ రాజేంద్రప్రసాద్, ఎం.పి.ఓ అఫ్జల్, పంచాయతీ కార్యదర్శి,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు మరియు గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ సాదు నిర్మల, ఎంపిపి మచ్చ అనసూర్యలను గ్రామంలోని అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు శాలువాతో సన్మానించారు.



# సేంద్రీయ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం

## కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డా.రాజన్న



**మామునూర్ ప్రభాతవార్త మార్చి 06:**
మండల కేంద్రం మామునూర్ కృషివిజ్ఞాన కేంద్రంలో సేంద్రీయ వ్యవసాయంపై ఒక్కరోజి శిక్షణా కార్యక్రమంలో కృషి విజ్ఞాన ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడతూ రైతులు రసాయన ఎరువులు పురుగు మందులు అధికంగా వాడడం వలన నేల సారాన్ని కోల్పోతుందని రైతులు జీవన ఎరువులను వర్మి కంపోస్టును వాడడం వలన నేల సారవంతం అవుతుందని అధిక దిగుబడి జరుగుతుందని తెలిపారు. పంట ఉత్పత్తి కూడా తగ్గుతుందని సేంధ్రీయ ఎరువులు వాడడం వలన అనేక రోగాలనుండి మనల్ని మనం కాపాడు కోచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్ర వేత్తలు డా.సౌమ్య, రాజు, సాయికిరణ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండలో ఘనంగా మహిళా దినోత్సవం

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 06:**
మండల కేంద్రంలోని కొత్తకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు సునితా దేవి, ఉపాధ్యాయులు రాణి, తెలుగు ఉపాధ్యాయులు సమాదేవిని ఉపాధ్యాయ బృంధం విధ్యార్ధులు సంయుక్తంగా పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు సమాన హక్కులు కలిగి ఉన్నాయని, నేడు అన్నిరంగాల్లో దూసుకెల్తున్నారని భువి




నుండి దివి వరకు తమ సత్తాను చాటుతున్నారని కొనియాడారు. దేశంలో తొటి ప్రదానమంత్రి ఇంధిరా దేవి, ఐపిఎస్ గా కిరణ్ బేడి, అంతరిక్ష చోదకులుగా కల్పనా చావ్లా, సమాజ సేవలో మధర్ తెరెసా, క్రీడల్లో పిటి ఉషా, సానియా మీర్జా లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఎవరికి నచ్చిన రంగాల్లో విజయం సాధించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విధ్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమదారుడు నుంచి మమ్మల్ని రక్షించండి

**-మంగలిబండ రైతులు అధికారులకు వేడుకోలు**

**రఘునాథపల్లి, మార్చి6 ప్రభాతవార్త :**
మండలంలోని మంగలిబండతండా గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బతండాకు చెందిన తోట సింగ్ వేధింపుల బారినుంచి తమను కాపాడాలని అదే తండాకు చెందిన రైతులు మూడ్ దేవా, మూడ్‌చంద్రు, మూడ్‌సురేందర్, మూడ్ మేన్యా అధికారులను వేడుకుంటున్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మంగలిబండతండా గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బతండాలో ఖిలాషాపురం రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 1121లో గుగులోతు దేవా, గుగులోతు చంద్రు, గుగులోతు సురేందర్, గుగులోతు మేన్యాకు వారి స్వాధీనంలో ఉన్న భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ఐతే సుమారు నాలుగు సంవత్సరాల క్రితం ఇదే దుబ్బతండాకు చెందిన తోట సింగ్ అనే వ్యక్తి నలుగురికి చెందిన భూమిని తల ఎకరం చొప్పున మొత్తం నాలుగు ఎకరాలు కొనుగోలు చేసుకుంటానని నమ్మించి విక్రయించాలని తమను కలిసాడన్నారు. భూమి ధరకూడా మాట్లాడి తోట సింగ్ అనే వ్యక్తి అదే సంవత్సరం కొంత బయానా ఇచ్చి మిగతా డబ్బులు ఇవ్వకుండా మమ్ములను తనచుట్టు తిప్పుకుని అనేక ఇబ్బందులకు గురిచేశాడని వారు తెలిపారు. దీంతో చేసేది ఏమీలేక తోటసింగ్‌పై గతంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీకూడా పెట్టడం జరిగిందన్నారు. ఐతే తోట సింగ్ పెద్దమనుషుల సమక్షంలో మాకు రావాల్సిన డబ్బులు ఇస్తానని చెప్పి తిరిగి మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వారు వాపోయారు. కాగా, పంచాయతీ పెట్టి సంవత్సరాలు గడిచిపోయాయని, ఇక అతని చర్యలతో విసిగిన తాము తమ భూమిని తోటసింగ్‌కు ఇవ్వమని గతంలో అతనికిచెప్పినట్లు తెలిపారు. కుటుంబ అత్యవసరాల నిమిత్తం అదే నాలుగు ఎకరాల భూమిని తామంతా కలిసి మచ్చుపహాడ్‌కు చెందిన అజ్మీరా చంద్రు అనే వ్యక్తికి విక్రయించడం జరిగింది. ఐతే అతను ఎవరికి విక్రయించాడో తమకు తెలియదని వారు తెలిపారు. కానీ తోటసింగ్ అనే వ్యక్తి తమ భూమిని తమకే తెలియకుండా గతంలోనే ఆర్‌ఓఆర్‌లో అక్రమ పట్టా చేసుకున్నాడని మాకు ఈ మధ్య తెలిసిందని రైతులు వాపోయారు. ఐతే తోటసింగ్ సర్వేనంబర్ 1122లో అక్రమ పట్టా చేసుకున్నట్లు తెలిసిందని వారు తెలిపారు.



పైగా తామంతా కలిసి చంద్రుకు విక్రయించింది మాకు వంశపరంగా వచ్చిన 1121సర్వేనంబర్‌లోని భూమిని ఐతే మా భూమినే చూపిస్తు అదే 1122సర్వేనంబర్‌గా అధికారులకుచెబుతు వారిని తప్పుదోవ పట్టిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. పైగా అక్రమ పట్టాను అధికారులకు చూపించి తమ భూమిని విక్రయించిన వారిమీద తప్పుడు కేసులుపెట్టి వారిని వేధింపులకు గురిచేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ భూమిని విక్రయించిన వారిమీద తప్పుడు కేసులు ఎత్తివేయాలని రైతులు కోరారు. మా భూమిని అక్రమంగా పట్టాచేసుకున్న తోటసింగ్‌పై చర్యలు తీసుకోవాలని దుబ్బతండాకు చెందిన రైతులు కోరుతున్నారు.

# కాలువల్ల ప్రమాదాలుజరుగుతున్న పట్టించుకోరా

**– మురుగునీటిలో ప్రయాణం**

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి6 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి విశ్వనాథపురం మీదుగా తమ గ్రామాలకు వెళ్లాలంటే రోడ్డు మధ్యలో ఉన్నటువంటి కాలువల వల్ల తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విశ్వనాద పురం మీదుగా తానేదార్‌పల్లి, తీగారం గ్రామాలకు వెళ్లే వారికి ఈ కాలువల వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయని, విశ్వనాథపురం గ్రామం దాటిన తరువాత కాలువలో మురుగునీరు ప్రవహిస్తుందని, ఆతరువాత మొండి మర్రిమత్తడి కాలువ, సమ్మనికుంట మత్తడి చింతలోళ్ల మత్తడి, తానేదార్ గ్రామ పక్కన మజీద్ వద్ద కాలువల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానాకాలం వస్తే అంతేసంగతులు



విశ్వనాథపురం దాటిన తరువాత కాలువలో నిత్యం ఆ గ్రామ మురుగు నీరు జీవనదిలా పారుతుంది. ఈ సమస్య గత తొమ్మిదేళ్ల నుంచి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా తానేదార్‌పల్లి, తీగారం గ్రామాల నుంచి స్టేషన్‌ఘన్‌పూర్‌కు అత్యవసర పనిమీద రాత్రిపూట రావాలన్నా స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి పై గ్రామాలకు వెళ్లాలంటే ద్విచక్రవాహనదారులు కాలువలోపడి గాయాల పాలవుతున్నారు. కావున అధికారులు వెంటనే స్పందించి కాలువలన్నింటిలో పెద్దపైపలు వేసి రోడ్డునిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**–కాలువల సమస్యను పరిష్కరించాలి..:**
**బత్తిని అశోక్‌గౌడ్(తానేదార్‌పల్లి గ్రామస్తుడు)**

అత్యవసరం వచ్చినప్పుడు తమ గ్రామంనుంచి స్టేషన్‌ఘన్‌పూర్ వెళ్లాలంటే రోడ్డుకు మధ్యలో ఉన్నటువంటి కాలువలలో నీరు ప్రవహిస్తు ఉండడం చేత గుంతలు కనిపించక రాత్రిపూట వాహనదారులు కాలువలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. అదేవిధంగా రోడ్డు కూడా అస్తవ్యస్థంగా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని అశోక్ కోరారు.

## ఆటవస్తువులు, పండ్లు పంపిణీ



**జనగామ టౌన్, మార్చి6 ప్రభాతవార్త :**
సత్యసేవా మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షురాలు గంధమాల మహిమారాణి, సంఘం సభ్యులు కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం 20వ వార్డు సత్రం కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ జూకంటి లక్ష్మీ శ్రీశైలం హాజరై అంగన్‌వాడీ కేంద్రానికి ఆటవస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బి.పూర్ణిమ, అంగన్‌వాడీ టీచర్ వేముల స్వర్ణలత, సంఘం సభ్యులు సంతోష, కవి విజయ, ఐసాక్, కృష్ణ, వందన, బాలమణి, రేఖ, ఇ.నర్సింహులు, అంగన్‌వాడీ పిల్లలు, తల్లులు, ఆయా ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న చల్ల దంపతులు



**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి6 ప్రభాతవార్త :**
మండలంలోని తాటికొండ గ్రామపంచాయతీ పరిధిలోని దర్గాఉత్సవ కార్యక్రమంలో సర్పంచ్ చల్లఉమాదేవి, వైస్ ఎంపీపీ చల్లసుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. సోమవారం జరిగిన ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్నిమతాల పండుగలను సమానంగా గౌరవిస్తున్నారని అన్నారు. అనంతరం సర్దార్‌సర్వాయిపాపన్న గడికోటలో దర్గా హజ్రత్ రుహుల హుస్సేని రహమతుల్లా అలై సందల్ ఊరేగింపు కార్యక్రమంలో చల్ల దంపతులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు, దర్గా కమిటీ సభ్యులు, యూత్ నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## శ్రీచైతన్య స్కూల్‌ను మూసివేయించిన అధికారులకు కృతజ్ఞతలు

**- ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్**



**జనగామ టౌన్, మార్చి6 ప్రభాతవార్త :**
తప్పుడు పత్రాలతో నడిపించిన శ్రీచైతన్య స్కూల్‌ను మూసివేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు, నష్టపోయిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించి తగిన న్యాయం చేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ అన్నారు. సోమవారం జనగామలో ఎన్ఎస్‌యుఐ నాయకులు నిర్వహించిన సామూహిక సమావేశంలో జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ పోరాట ఫలితం వల్లనే ప్రజలను మోసం చేస్తూ డబ్బులు దోచుకున్న శ్రీచైతన్యను పూర్తిగా మూసివేయడం జరిగిందని, దానికి డీఈవోకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పిలిపించి అవగాహన కలిగేలా చేసి పదవ తరగతి విద్యార్థులకు రక్షణ కల్పిస్తూ మిగిలిన విద్యార్థులకు తక్షణమే వేరే పాఠశాలలో అడ్మిషన్లు ఇప్పించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. అయినప్పటికీ పాఠశాల యాజమాన్యం మూర్ఖంగా వనయవహరిస్తూ పర్మీషన్ కల్పించాలని టెన్త్‌బోర్డుకు వెళ్లడం ఆర్‌జెడి, డీఈవో పనితినాన్ని హేళన చేసేలా ఉందన్నారు. జనగామలో ఇలాంటి తప్పుడు పద్ధతిలో శ్రీచైతన్య పాఠశాలను పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజలు కళ్లుతెరిచి అన్నిచూసి తగిన జాగ్రత్తలు వహించాలని విజ్ఞప్తిచేశారు. ప్రజలను మోసం చేసి తీసుకున్న ఫీజులను వారి డబ్బు వారికి ఇప్పించ తిరిగి జనగామలో శ్రీచైతన్య పాఠశాలను రాకుండా చూసుకోవాల్సిన పూర్తి బాధ్యత అధికారులదేనన్నారు. కార్యక్రమంలో గోపి, శివ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ డిపోలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**జనగామ టౌన్, మార్చి6 ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానికజనగామ ఆర్‌టీసీ డిపోలో మేనేజర్ వెల్దండ జ్యోత్స్న అధ్యక్షతన వేడులకను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లింగాలఘణపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ, వార్డుకౌన్సిలర్ బండపద్మ హాజరై మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని, ప్రస్తుతం అన్నిసేవలు చేస్తూ అన్నింట్లో పాల్గొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో గానం, నృత్యప్రదర్శన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌టీసీ కార్మికుల పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో అద్భుతంగా రాణించిన పిల్లలకు బహుమతులను అందచేశారు. అనంతరం రెగ్యులర్ ప్యాసింజర్లను సన్మానించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఆఫీస్ సూపరింటెండెంట్ యాదామనిరావు చేయగా పెద్దసంఖ్యలో మహిళా కండక్టర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ రాఘవేంద్ర, ఆఫీస్ సిబ్బంది, కార్మిక నాయకులు రాజ్యలక్ష్మి సురేందర్, గిరిమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ

పాలకుర్తి, మార్చి6 ప్రభాతవార్త :

మండలకేంద్రానికి చెందిన వీరమనేనిసోమేశ్వరరావు ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.



## పాలకుర్తి వార్త

## బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జిగా గుర్రపు వెంకటేశ్వర్లు

చిల్పూర్, మార్చి6 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన గుర్రపు వెంకన్నను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జిగా నియమించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తనను నమ్మి మరోసారి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే రాజన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే తన నియామకానికి సహకరించిన చిలుపూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సాగునీటి సాధన కమిటీ కన్వీనర్‌ను కలిసిన మండల ఇన్‌చార్జి

చిల్పూర్, మార్చి6 ప్రభాతవార్త :



మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన గుర్రపు వెంకటేశ్వర్లు సోమవారం తనపై నమ్మ కంతో మండల ఇన్‌చార్జిగా ఎమ్మెల్యే రాజయ్య నియమించిన సందర్భ ంగా సాగునీటి సాధన కమిటీ కన్వీనర్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. మండల ఇన్‌చార్జి మండలంలోని కార్యక్రమాలు, పనులను తన సొంతపనితో, మండలాన్ని నమ్మ కంతో కృషిచేస్తానని వెంకటేశ్వర్లు తెలిపారు.

## పాకాల మహిళా బ్యాంకులో హోలి సంబరాలు

నర్సంపేట, మార్చి 06, ప్రభాతవార్త



పట్టణంలోని పాకాల మహిళా బ్యాంకులో అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి అధ్యక్షతన హోలి సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా బ్యాంకు అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి మాట్లా డుతూ ప్రతి ఏటా మహిళలతో హోలి సంబరాలు మహిళా బ్యాంకులో కుల మతాలకతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో ప్రత్యేక సంతరించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి పద్మ, చిలువేరు రజిని భారతి, వాసంకరణ, తక్కలపల్లి ఉమా, గొర్రె, రాధ, పాలడుగుల అనిత, శ్రీదేవి, కీసర, విజయ, మాధవితో పాటు బ్యాంక్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం

నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం, వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని నారక్కపేట, బజ్జుతండా గ్రామాలలో ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేశారు. నారక్కపేటలోని సర్పంచ్ వక్కల మల్లక్క, ఎంపిటిసి ఓదెల విజయలక్ష్మిలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. అనం తరం మహిళా వార్డు సభ్యులకు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఝాన్సీరాణి, శ్యామలదేవిలకు, అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం చేశారు. బజ్జు తండాలో సర్పంచ్ జాటోతు పద్మ, ఎంపటిసి అజ్మీర లక్ష్మి, ఉపసర్పంచ్ జర్పుల లలతో పాటు అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలపై కేసునమోదు

జఫర్‌గడ్, మార్చి6 ప్రభాతవార్త :



మండలంలోని ఉప్పుగల్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 1000లోగల భూమిలో అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మాధవ్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఉప్పుగల్లు గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న జఫర్‌గడ్ పోలీసులకు మొరం తీసుకుపోతున్న వాహనాలు కనబడడంతో దానికి సంబంధించిన జేసీబీ, మూడు టిప్పర్లను వెంటనే స్వాదీనం చేసుకుని కేసునమోదు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా మొరం అక్రమంగా తరలిస్తే వాహనాలు సీజ్‌చేసి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైఎస్ఆర్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా విజయ్‌నాయక్

పాలకుర్తి, మార్చి6 ప్రభాతవార్త :



వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా మండలంలోని మల్లంపల్లి శివారు లచ్చునాయక్ తండాకు చెందిన విజయ్ నాయక్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. ఈసందర్భంగా విజయ్‌నాయక్ మాట్లాడుతూ తనకు ఇంతపెద్ద బాధ్యత, అవకాశం ఇచ్చినందుకు పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో, మండలంలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజాసమస్యలపై ఎల్లప్పుడు పోరాటం చేస్తానని అన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం



రఘునాథపల్లి, మార్చి6 ప్రభాతవార్త :

తెలంగాణ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు స్టేషన్ఘన్‌పూర్ నియోజకవర్గం రఘునాథపల్లి మండల పరిధిలో నిడిగొండ గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొంగరి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల మల్లేశం, మండల నాయకులు ఈర్యానాయక్, బైరగోని బాలయ్య, నకిరేత సత్తయ్య, బీరు యాదగిరి, సీనియర్‌నాయకులు జ్యోతి లక్ష్మీనారాయణ, మాల మల్లేశం, దేవరసాయిలు, కాడబోయిన భాస్కర్, ఎండి.అప్జల్ పాల్గొన్నారు.

# 5వ తరగతి ప్రవేశ పరీక్ష తేదిని పొడగించాలని వినతిపత్రం

నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 5తరగతి ప్రవేశ పరీక్ష తేదిని పొడగించాలని ఆర్‌సీవో విద్య రాణి ద్వారా తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాల పాఠశాల కార్యదర్శి డాక్టర్ శ్రీ రోనాల్డ్ రాస్‌కి వాట్సాప్ ద్వారా మరియు ట్విట్టర్ ద్వారా ఏబీఎస్ఎఫ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బోట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు గిరిజన బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుకు చేసుకోవడానికి సోమవారం చివరి రోజు కాబట్టి మరియు ఆదివారం కావడంతో సర్వర్ డౌన్ ఉండడంతో మీసేవ సెంటర్ల వద్ద విద్యార్థి యొక్క తల్లిదండ్రులు పిల్లల అప్లికేషన్ కోసం ఎదురుచూసే పరిస్థితి నెకొంది కాబట్టి సంబంధిత గురుకులాల కార్యదర్శి స్పందించి ప్రవేశ పరీక్ష



డేటు పెంచి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త

నర్సంపేట మండలంలోని కమ్మపల్లి ఉన్నత పాఠశాల నందు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.16 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ముస్తాబై తోటి విద్యార్థులకు బోధన చేశారు.హెచ్‌ఎంగా జి.సత్విక, డీఈవోగా జి.సంజయ్, ఎంఈవోగా ఎ.సిద్దు, పీఈటీగా జి.రాజేష్, అటెండర్‌గా మనికంఠ, ఉపాధ్యాయులుగా గడ్డం అముల్య, ఆర్.తేజస్విణి, బి.గీతిక, టి.శివాణి, పి.స్ఫూర్తి, వి.రేణుక, టి.రిషి, పి.నాగరాజు, పి.అఖిల్, ఎ.పార్ధులు వ్యవహరించారు.పరీశీలకులుగా హెచ్ఎం జి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు కె.మనోహర్, సారంగపాణి, దార గణేష్, వాణీ, జ్యోతి, అరుణ, జగన్, మోహన్, వెంకన్న, మురళీధర్‌లు వ్యవహారించారు.

## విద్యార్థులు వర్తమాన సమాజాన్ని ఆలోచించాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6 ప్రభాతవార్త :




సమాజంలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు వర్తమాన భవిష్యత్‌ను ఆలోచించకపోవడం వల్లనే తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారని విద్యార్థులు యువతీ యువకులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్నఐలయ్య విద్యార్థులకు సూచించారు. సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సామాజిక శాస్త్రాలు, కళాశాల ఐక్యా ఏసీ లక్ష్యాల నిర్దేశం విద్యార్థుల బాధ్యత అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోతు, డా.శేషు, డా.వీరస్వామి, డా.లక్ష్మీనారాయన, డా.బిక్షపతి, డా.చిర్రారాజు, డా.రమేష్, డా.సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డిజిలో హోలి ఉత్సవాలు

భూపాలపల్లి, మార్చి06, ప్రభాతవార్త




భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో సోమవారం హోలి పండుగ సందర్భంగా విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పలు రకాలకు చెందిన కలర్స్‌ను ఒకరికి ఒకరు పూసుకుంటూ సంబరాలు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఆనందకరమైన పండుగ హోలి అని అన్నారు. రసాయనిక రంగులను వాడకూడదని, సహజ సిద్ధమైన రంగులను ఈ సందర్భంగా వాడాలని కోరారు. ఉపాద్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు టిఎంకేజెయు రాష్ట్ర బాధ్యులు కొప్పుల బుచ్చిరాములు అన్నారు. ఈ మేరకు ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో వరంగల్, హనుమకొండ మున్నూరుకాపు జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరాములు మాట్లాడుతూ మున్నూరు కాపు జర్నలిస్టులు ఐక్యంగా ఉంటూ హక్కుల సాధన కోసం పాటుపడాన్నారు. అదేవిధంగా అన్ని రంగాలలో ముందుకు సాగాలన్నారు. త్వరలో హైదరాబాద్ రాష్ట్ర స్థాయి మున్నూరుకాపు జర్నలిస్టుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మున్నూరుకాపు జర్నలిస్టులకు ఎలాంటి ఆపద వచ్చినా కూడా అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా మున్నూరుకాపు జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షునిగా గజ్జ సురేష్, ప్రధాన కార్యదర్శిగా నీరటి శ్రీహరి, మున్నూరుకాపు జాతీయ కోఆర్డినేటర్‌గా కూసం సారంగపాణిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు యంసాని శ్రీనివాస్, తోకల అనిల్, శీలం రమేష్, పడాల తిరుపతి, కొమ్ము రాజేషన, పారిజాతం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## మేనేజ్మెంట్ విద్యార్థులు ఆర్థిక వ్యవస్థను గమనించాలి

-ప్రిన్సిపల్ బన్న ఐలయ్య

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6 ప్రభాతవార్త :



భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థను ఎప్పటికప్పుడు విద్యార్థులు అవగతం చేసుకోవాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య విద్యార్థులకు సూచించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఎంబీఏ(మేనేజ్మెంట్) విభాగం ఆధ్వర్యంలో జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులకు స్వాగత పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులునిత్యం వ్యాపార ధోరణి, ఆర్థిక వ్యవస్థ, పరిశ్రామిక విధానం, పరిపాలన వ్యవహారాలు గమనించాలని, ప్రతి విద్యార్థి నిత్యం పత్రికలు చదవాలని, వాటినుంచి ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చునని అన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, ఎంబీఏ విభాగం అధిపతి డాక్టర్ కనకయ్య, డాక్టర్ సురేష్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ నరేందర్‌నాయక్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సోమశేఖర్ పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ, శారీరక, మానసిక ధృఢత్వానికి తైక్వండో అవసరం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6ప్రభాతవార్త :



జిల్లాకేంద్రంలోని బాలసముద్రం చిల్డ్రన్‌పార్కులోజరిగిన తైక్వండో జూనియర్స్ బెల్ట్‌టెస్ట్‌లో విజయం సాధించి పుమ్‌సే ప్రదర్శ చేసిన చిన్నారులకు తైక్వండో కరాటే మాస్టర్ గడ్డం వెంకటస్వామి బెల్టులు ప్రధానోత్సవం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత పాశ్చత్య దేశాల సంస్కృతి, విచ్చలవిడి తనంవల్ల క్రమశిక్షణ లేకుండా పెరుగుతున్నారని, తద్వారా అసాంఘిక కార్యకలాపాల వైపు ఆకర్షితులై గంజాయి మద్యపానం లాంటి మత్తుపదార్థాలకు అలవాటుపడి వారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్ల బంగారు భవిష్యత్‌కోసం విద్యాబుద్ధులతోపాటు శారీరక మానసిక ఎదుగుదలకు తైక్వండో శిక్షణ అందించాలని అన్నారు. రానున్న వేసవిసెలవుల్లో ప్రత్యేక సమ్మర్‌క్యాంపు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, అక్షయ, కోచ్‌పూర్ణ,కోచ్ సంపత్ మామునూరి తదితరులు పాల్గొన్నారు.

## 14నుంచి ఎంసీఏ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6ప్రభాతవార్త :

కేయూ పరిధిలో ఎంసీఏ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈనెల 14నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం రెండుగంటల నుంచి ఐదు గంటల వరకు జరుగుతాయని, చరవానులు లేకుండా పరీక్షకు హాజరు కావాలని, మిగతా వివరాలకు కేయూ వెబ్‌సైట్‌ను చూడాలని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.




## ఆర్టీసీ డిపోలో ఘనంగా మహిళా దినోత్సవం

భూపాలపల్లి, మార్చి06, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి అద్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారిణి బుర్ర సునిత, డాక్టర్ ప్రసన్నలక్ష్మి హాజరయ్యారు. మహిళా దినోత్సవంను పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులతో పాటు వివిధ ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర సునిత మాట్లాడుతూ మహిళల్లో ఉన్న కళా ప్రతిభపాటవాలను వెలికితీసి బహుమతులను ప్రధానం చేయటం పట్ల అభినందించారు. భాగంగా డిపో, బస్టాండ్‌లో పనిచేసే అవుట్ సోర్సింగ్ మహిళలను సన్మానించారు.

## సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

భూపాలపల్లి, మార్చి06, ప్రభాతవార్త



పోలీస్‌స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంకు వచ్చిన 16 పిర్యాదులను స్వీకరించి, వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## పారిశుధ్య పనుల పరిశీలన చేసిన చైర్ పర్సన్

భూపాలపల్లి, మార్చి06, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డులో సోమవారం చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ శానిటైజేషన్, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు కౌన్సిలర్ బానోతు రజితజుమ్మునాయక్‌తో కలసి పరిశీలన చేశారు. వేశాలపల్లి గ్రామంలో డ్రేనేజి, చెత్త, పిచ్చి మొక్కలను శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతేరాజు, గురిజాల శ్రీనివాస్, దుండ్ర కుమార్, కొడారి రాజు, ఈర్ల స్వప్న, తాత సంపత్, గంట లక్ష్మన్, కీర్తీ సదానందం, పర్శవేని సాంబయ్య, మేకల తిరుపతి, తాత శ్రీధర్ పాల్గొన్నారు.



## పిల్లల పెంపకంపై శ్రద్ధ చూపాలి



మరిపెడ,మార్చి06,ప్రభాతవార్త:

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించి వారి పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపిపి గుగులోతు అరుణారాంబాబు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ మరిపెడ సిడిపివో ఆధ్వర్యంలో శిశుమాసోత్సవాలను నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రసనం, గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. అర్హులైన గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు సమతూల్య ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, డాక్టర్ సౌజన్య, నరేష్, కళ్యాణి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, పద్మ, విజయ, సుధ, శ్రీదేవి, నీరజ, రాణి, కవిత, శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం చూపరాదు



మహబూబాబాద్,మార్చి06,ప్రభాతవార్త:

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం చూపరాదని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను స్వీకరించారు. పోలీస్‌శాఖపై ప్రజలకు నమ్మకం పెరిగేలా పనిచేయాల న్నారు. తమకు ఎమైనా సమస్య వస్తే ధైర్యంగా పోలీస్‌స్టేషన్‌కు వస్తే సమస్య పరిష్కారం అవుతుందని నమ్మకం కలుగాలన్నారు. ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 11.30గంటల నుండి 2గంటల వరకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## నీటిసంపులో పడి బాలుడు మృతి

గార్ల, మార్చి6 ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు నీటిసంపులో పడి బాలుడు మృతి చెందిన విషాధసంఘటన సోమవారం శేరిపురం పంచాయితీ చవిటీతండాలో జరిగింది. ఎస్సై బాణోత్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి శేరిపురం పంచాయితీ చవిటీ తండా గ్రామానికి చెందిన గుగులోత్ వీరన్న బేబి దంపతుల మూడవ సంతానం బాలుడు శశాంత్‌కుమార్(4) ఇంటివద్ద ఆడుకుంటు ప్రమాదవశాత్తు నీటిసంపులో పడిపోయి మృతి చెందాడని పెర్కొన్నారు. ఆసమయంలో ఇంటివద్ద తల్లిదండ్రులు లేకపోవడం చూడటానికి గాని రక్షించుకోవడానికి వీలు లేకుండాపోయిందని తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. బాలుడు మృతితో తండాలో విషాధఛాయలు అలుముకున్నాయి. మృతిచెందిన బాలుడు తండ్రి గుగులోత్ వీరన్న పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కొన్నారు.

### హోలి సంబరాలు... కామదహనంలో పాల్గొన్న కార్పొరేటర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వ ర్యంలో స్థానికు లకు, బల్దియా సిబ్బం దికి హోలి సందర్భంగా రంగులు పంపిణి చేశా రు. పిన్నవారి వీదిలోని తమ బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట హోలి పూజలు నిర్వహించి, క కామడ కాలుస్తూ స్థానికులతో కలిసి హోలి సంబరాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక మహిళలు, డివిజన్ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదల ఇంటికి నేరుగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఎమ్మెల్యే



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందించాలనే లక్ష్యంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపేనేని నరేందర్ ప్రతి పేదవారింటికి లబ్ధి చేకూరే విధంగా 19వ డివిజన్లోని సుమారు 17 లక్షల విలువగల కళ్యాణలక్ష్మి, మూడు సీఎం సహాయనిధి ద్వారా అందిన చెక్కులను నేరుగా లబ్ధిదారులింటికి వెళ్లి వారికి అందించడం జరిగింది. అలాగే అన్ని కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలను నిర్మిచుకోవడానికి ప్రభుత్వ ద్వారా ఎమ్మెల్యే ఎమ్మెల్యే నరేందర్ చొరవ చూపి వారికి తూర్పు నియోజకవర్గ రంగశాయిపేటలోని గీత పారిశ్రామిక సంఘ నాయకులకు 10లక్షల ప్రొసీడింగ్ కాపీ, గంగపుత్రుల కోసం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి 20లక్షల ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే నరేందర్ స్వయంగా వారికి అందించారు. ఇందులో భాగంగా 13 డివిజన్లలోని ఇల్లు లేని వృద్ధ దంపతులకు స్థానిక కార్పొరేటర్ సురేష్‌జోషితో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలో ఆడబిడ్డలకు అండగా తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజలు గొప్పగా ఎదుగుతున్నారని ముదిరాజ్‌లు గంగ పుత్రులకు 400 కోట్లతో చేప పిల్లల పంపిణి చేసి 7600 కోట్ల మత్స్యసంపద పెంచుతున్నామని ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో బ్రతకాలని అందరికి భవనాలు నిర్మిస్తున్నామని నేడు గంగ పుత్రుల కోసం 20లక్షలతో నిర్మించనున్న ఆత్మగౌరవ భవన ప్రొసీడింగ్ కాపీలు అందజేశామని తెలిపారు. అనంతరం 26వ డివిజన్‌లోని తమ అభిమాని నూతన రెగ్జిన్ వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోగా ఎమ్మెల్యే స్వయంగా స్థానిక కార్పొరేటర్ బాలిన సురేష్‌తో కలిసి రెగ్సిన్ దుకాణాన్ని రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే డివిజన్లలోని రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి వారి నుండి వివరాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా ప్రజలకు సక్రమంగా రేషన్ అందాలని ఎటువంటి ఇబ్బందులకు ప్రజలను గురి చేయవద్దని రేషన్ డీలర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలిన సురేష్, సురేష్‌జోషి, ఒని స్వర్ణలతభాస్కర్, డివిజన్ అధ్యక్షులు, కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## ప్రజావాణిలో భారీగా ప్రజల నుండి వెల్లువెత్తిన వినతులు

### పరిష్కరించడంలో బల్దియా అధికారులు నిర్లక్ష్యం



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బల్దియాకు చెందిన వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వారు అందించిన వివరాల ప్రకారం ప్రజావాణిలో మొత్తం 82 ఫిర్యాదులు రాగా అందులో ఇంజనీరింగ్ విభాగం 14, టౌన్ ప్లానింగ్ విభాగం 39, పన్నుల విభాగం 14, ప్రజారోగ్య, సానిటేషన్ విభాగం 10, నీటిసరఫరాల విభాగం ఐదుగా బల్దియా ఉన్నతాధికారులు వెల్లడించారు. ముఖ్యంగా సోమవారం బల్దియాలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగం, పన్నుల విభాగానికి సంబందించి ప్రజల నుండి అందిన ఫిర్యాదులను అధికారులు పరిష్కరించడం లేదని బాదితులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, డిప్యూటి కమీషనర్లు అనిసూర్‌రసీద్, శ్రీనివాస్‌రెడ్డి, జోనా, ఎస్ఇలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్టు మాధవరెడ్డి, ఎంహెచ్‌వో డా.జ్ఞానేశ్వర్, విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఇఫ్టూ నూతన జిల్లా కమిటి ఎన్నిక

బయ్యారం మార్చి 6 ప్రభాతవార్త:

ఐఎఫ్‌టియు జిల్లామహసభలో నూతనకమిటిని ఎన్నుకున్నారు. బయ్యారంలో రెండు రోజులపాటు జిల్లా మహసభలు జరిగాయి. అ సోమవారకమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. బారతకార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జిల్లాకమిటి అద్యక్షులుగా ఎస్‌కె మదార్ ,ఉపాద్యక్షులుగా ఏపూరి వీరభద్రం,భూక్యా లింగ్యా,ప్రదాన కార్యదర్శిగా శివారపు శ్రీదర్,సహాయ కార్యదర్శులుగా మాదంశెట్టి నాగేశ్వరరావు, పిరాజమల్లు,కోశాదికారిగా వాసం శ్రీరాములు, కమిటి సభ్యులుగా లక్ష్మినారాయణ,తేజావత్ శోభన్,దొడ్డి తిరుమలేష్,పులిగిల్ల బాలమల్లు,కట్ట నాగరాజు,బట్టమేకల రాజు, మిట్టగడపల వెంకన్న,యండి మదార్, రామడుగు శ్యామల,బొమ్మగాని వెంకన్న,భూక్యా రాము,ఐలబోయిన దశరథం,చేపూరి సత్యంలను ఎన్నుకున్నారు.

## మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం



మహబూబాబాద్ రూరల్,మార్చి06,ప్రభాతవార్త:

మహిళా,పురుష సమానత్వం కోసం పురుషాదిపత్యాన్ని స్థిరికరిస్తున్న మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రగతిశీల మహిళాసంఘం జిల్లా కోశాధికారి సామ రజిత అన్నారు. సోమవారం మండలంలోని కంబాలపల్లి నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాదాన్ని పెంచి పోషిస్తుందని, పురుషాధిపత్యానికి బలం చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందన్నారు. దళిత, గిరిజన,మైనార్టీలపై హత్యాచారాలు, దాడులు, హత్యలు పెరిగిపోతు న్నాయని అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పెర్కొన్నారు. మహిళా, పురుష సమానత్వం కోసం మహిళా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి రమణమ్మ, కవిత, నీలమ్మ, సైదమ్మ ,పూలమ్మ,జయమ్మ, ఉమ, భద్రమ్మ, సరళ,రేణుక, పద్మ, స్వరూప, నసీమ తిదితరులు పాల్గొన్నారు.

## అమ్మే సృష్టికి మూలం



మహబూబాబాద్ రూరల్,మార్చి06,ప్రభాతవార్త:

ఆడపిల్లలు అంటే అమ్మకు ప్రతిరూపం అని అమ్మే ఈ సృష్టికి మూల స్థంభం అని మెరుగైన సమాజం కోసం అమ్మను ప్రతిఒక్కరు గౌరవించా లని సేవ్ ది గర్ల్ చైల్డ్ సంస్థ వ్యవస్థాపకులు నవాబ్ శివకుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం వ కంబాలపల్లి గ్రామంలో చంచల్‌గూడ సెంట్రల్ జైల్ ఎస్పీ, వారి మిత్రబృందం మాతంగి వీరస్వామిలు గ్రామీణ పేద మహిళా విద్యార్థులకు గ్రూప్-4 స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అ . మెరుగైన సమాజం కోసం అమ్మను గౌరవిస్తూ కాపాడుకుందామని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బిర్రు వెంకటనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ కార్యాలయాన్ని తరలించాలి

**మహబూబాబాద్ రూరల్, :** గతంలో మండల విద్యాశాఖ కార్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయంగా మార్పు చేయడం జరిగిం దని నూతన కలెక్టర్ కార్యాలయంలోకి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోకి మార్చడం జరిగిందని ఆ కార్యాలయంలోకి మండల విద్యాశాఖ కార్యాల యాన్ని తరలించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) మండల అధ్యక్ష,కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సజ్జనాము విద్యాసాగర్‌లు పెర్కొన్నారు. సోమవారం మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రాంతాల నుండి ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ కార్యాల యానికి వచ్చిన సమయంలో సరైన గదుల సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి సమయంలో పాత ఎంఈవో కార్యాలయంలోకి మార్చాలని అధికారులను కోరారు.

# కల్వర్టుకు మరమత్తు చేయాలని రాస్తారొకోః సిపిఎం

నెల్లికుదురు, మార్చి 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మార్కెట్ గోడామ్‌ల వద్ద అర్‌అండ్‌బి రోడ్డుపై ఉన్న కల్వర్టు పాడైపోయిందని, దీనితో వాహానాదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రమాధ పొంచి ఉందని తెలిసినా కల్వర్టుపై ప్రయాణించాల్సి వస్తుందని తక్షణమే అర్‌అండ్‌బి అధికారులు స్పందించి మరమత్తు చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం రోడ్డుపై రాస్తారొఖో చేపట్టారు. రాస్తారొఖోను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి తిలక్‌బాబు, సిఐటి యు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ....ఈ కల్వర్టు వ్యవసాయ మార్కెట్ తోపాటు తహాశీల్దార్,ఎంపిడిఓ, ఎస్సీ హాస్టల్‌కు దగ్గరగా ఉన్నపటికి ఈ కల్వర్టుపై అందరు జిల్లా అధికారులు,ఎంపి, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు పోతుంటారు తప్ప పట్టించుకునే అధికారి కనపడుటలేదన్నారు. ఇక రాత్రి సమయాల్లో పరిసరాలు తెలియని వాహానాలు వస్తే ప్రమాధం మాత్రం తప్పకుండా జరుగుతుందన్నారు. కల్వర్టు ఇంత పాడైనా అర్‌అండ్‌బి అధికారులకు నిద్రమత్తు వీడటం లేదన్నారు. ప్రమాదాలు జరిగితే కాని స్పందిస్తారా అని హెద్దెవ చేశారు. తక్షణమే అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వత కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య బిచ్యానాయక్, బొల్లం ఎల్లయ్య, ఏర్పుల ఎల్లయ్య, ఉప్పలయ్య, మోహాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య వాహనం బొల్తా

### -పలువురు వైద్యసిబ్బందికి గాయాలు

### -ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

దంతాలపల్లి,మార్చి 06, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గత నెల క్రితం నుండి ప్రారంభించిన కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారులు కంటివెలుగు కార్యక్రమానికి ప్రైవేట్ వాహనాలను అద్దెకు తీసుకొని మండలవ్యాప్తంగా తిరుగుతూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే గత కొద్దిరోజుల క్రితం సెలవులు ఉన్నప్పటికీ ప్రభుత్వ సొమ్ముతో అద్దెకు తీసుకున్న వాహనాన్ని సొంత పనుల కోసం కొంతమంది వైద్యసిబ్బంది రాజమండ్రి ప్రాంతంలోని మారేడుమిల్లి ప్రాంతానికి వెళ్లే క్రమంలో అదుపుతప్పి బొల్తాకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వైద్య సిబ్బందికి తీవ్ర గాయాలు కాగా అక్కడే సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై వైద్యశాఖ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని మండల ప్రజలు కోరుతున్నారు.

## పెయింటింగ్ పోటీల్లో హరిపిరాల విద్యార్థి ప్రతిభ

తొర్రూరు రూరల్, మార్చి 06, ప్రభాతవార్త



జాతీయస్థాయి పెయింటింగ్‌పోటీల్లో తొర్రూరు మండలంలోని హరిపిరాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి రాజు ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ ఎం రవి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. లయన్స్ ఇంటర్‌నెషనల్ పీస్ కాంటెస్ట్-2023 ఆధ్వర్యంలో ప్రపంచశాంతి అనే అంశంపై ఇటీవల నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి కుమ్మరి రాజు వేసిన పెయింటింగ్ అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థి రాజు, డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవిని ఉపాద్యాయబృందం,గ్రామస్థులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సుధాకరచారి, శ్రీనివాస్, సంపత్, రమేష్, రాజేశ్వర్,చంద్రప్రకాష్, మహేందర్, శ్రీనివాసులు, తస్లీమ, సుల్తానా, విజయలక్ష్మి, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి గ్రామసభ

సిర్పూర్(టి),ప్రభాతవార్త :

సిర్పూర్(టి) సమస్యల పరిస్కారానికి గ్రామసభ నిర్వహించారు. పెన్షన్‌దారుల సమస్యల పరిష్కారానికి, ఉపాధిహామీ పనుల కొరకు జాబ్ కార్డు పొందిన ప్రతీ ఒక్కరు ఉపాధిహామీ పనులలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ తోట మహేష్, మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్ హుస్సేన్, శార్డు సభ్యులు ఇఫ్వాత్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## కొండపర్తిలో చోరీ...

ఐనవోలు,మార్చి06,ప్రభాతవార్త



మండలంలోని కొండపర్తి గ్రామానికి చెందిన ఎలిగేటి రమణారెడ్డి ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం అదే గ్రామానికి చెందిన ఎలిగేటి రమణారెడ్డి ఉదయం తన వ్యవసాయం పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లాడు.మళ్లీ తిరిగి మద్యాహ్నాం ఆయనఇంటికి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉండి బీరువాలో ఉన్న 15తులాల వెండి,కాళ్ల పట్టీలు రూ.4200 నగదును ఎవరో గుర్తు తెలియని దుండగులు దొంగిలించారు.రమణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బోథ్, ప్రభాతవార్త:

మండలంలోని నక్కలవాడ గ్రామ పంచాయతీలోని కొత్తపల్లి, పట్నాపూర్ గ్రామాలలో మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు గ్రామస్తులకు చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్ మాట్లాడుతూ మహిళల సంరక్షణ కోసం ఎన్ని చట్టాలు తీసుకొని వచ్చినా మహిళలపై అఘాత్యాలు, దారుణాలు, అత్యాచారాలు రోజు రోజు పెరుగున్నావే తప్ప తగ్గడం లేదని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో సదస్సుల ద్వారా ప్రజలతో చైనత్యం వచ్చి మార్పు రావాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు కె. సుభాస్, ఆడెపు హరీష్; కుమ్మరి విజయ్‌కుమార్, పట్నాపూర్ సర్పంచ్ పంద్రం సుగుణ, నక్కలవాడ, ఉప సర్పంచ్ జ్యోతక్క సర్మేడి మడావి గంగారాం, మాజీ సర్పంచ్ గోపాల్‌పటేల్, తొడషం నిలకాంత్ రావ్, గంగారాం, మడావి మనోహర్, కోర్టు సిబ్బంది స్రవంతి, సంగీత పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

నస్పూర్, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీరాంపూర్ జియం కార్యాలయం విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులకు త్రో బాల్, టంగ్ ఆఫ్ వార్, బాంబ్ బ్లాస్ట్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జనరలన మేనేజర్ బి.సంజీవ రెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధా కుమారి ముఖ్య అతిథులుగా హాజరై ఆటల పోటీలు ప్రారంభించారు. విజేతలకు ఈ నెల 8న ప్రగతి స్టేడియంలో సిఈఆర్ క్లబ్‌లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో బహుమతులు ఏరియా జనరల్ మేనేజరన బి.సంజీవ రెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధా కుమారి చేతుల మీదుగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగుగ్గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఓస్వోటు జియం త్యాగ రాజు, డిజియం(పర్సనల్) పి.అరవింద రావు, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ పురుషోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రజానాయకులు గిరిజననేత హుస్సేన్‌నాయక్

నెల్లికుదురు, మార్చి 6, ప్రభాతవార్త



నిత్యం ప్రజల్లో ఉంటు,ప్రజల కోసం ఆహార్నిషలు కృషిచేస్తున్న ప్రజానాయకుడు గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌నాయక్ అని బిజేపి మండల పార్టీ అధ్యక్షులు చందు రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో హుస్సేన్‌నాయక్ 40వ జన్మధిన వేడుకను బాణసంచాకాల్చి అనంతరం కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరబోయిన సురేందర్, ఎస్సీ మోర్చ మండల అధ్యకులు వంగాల రామచందర్, బిజేవైఎం మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల శివసాయి, నాయకులు సుందర్, లక్ష్మన్, రమేష్, యాకాంబరం, యాకిరెడ్డి, గొప్పగాని శ్రీను,మల్లేష్, సారంగం, శ్రీనివాస్, ఉమేష్, సత్తయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల జీతాలు ఇవ్వాలి

తొర్రూరు రూరల్,మార్చి06,ప్రభాతవార్త



తొర్రూరు మున్సిపాలిటి కార్మికుగత మూడు నెలల నుండి వేతనాలు రాక అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే వారికి వెతనాలు ఇప్పించాలని కొత్తపల్లి రవి డిమాండ్‌చేశారు. సోమవారం మంగళంపల్లి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు నెలల కార్మికులు జీతాలు రాక అనేక అవస్థలు పడుతున్నారని తొర్రూరు మున్సిపల్ చైర్మన్, కమీషనర్‌లకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా వారు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. బాకాయిలు చెల్లించని యెడల ఎనిమిదో తారిఖున నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నరసింహ, అర్వపల్లి వెంకన్న, శేఖర్, వెంకన్న, శ్రీరాములు, నవీన్‌చంద్రయ్య, వెంకటమ్మ,మురళి, అశోక్, వెంకటయ్య,మల్లయ్య, సోమలక్ష్మి,యాకమ్మ తదితరులు ఉన్నారు.

## వ్యర్థాల నిర్వహణపై అవగాహన సదస్సు

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

భూమిపై రోజు రోజుకు పెరిగిపోతున్న ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాల వలన భవిష్యత్తులో మానవాళి అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటన ఎడ్యుకేషన్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ విద్యాభూషన్ పేర్కొన్నారు. సోమవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిర్పూర్ పేపర్ మిల్ సెంటర్ పర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు వ్యర్థాల నిర్వహణ, నియంత్రణలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థ పదార్థాలను నియంత్రించడంతో పాటు వాటిని తిరిగి ఉపయోగించుకునేలా నిర్వహించాలని ఆయన సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహం మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ అనుకూల పరిస్థితులను కల్పించడానికి కృష




# చిరుధాన్యాల ప్రాధాన్యత తెలుసుకోవాలి

**గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త**

ప్రస్తుత పరిస్థితుల్లో సిరి ధాన్యాల ప్రాధాన్యత గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గూడూరు ఐసిడిఎస్ సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, తహసిల్దార్ అశోక్‌కుమార్‌లు అన్నారు. అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా సోమవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిల్లెట్ ఫెస్టివల్ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఆరోగ్యకరమైన జీవనం కొరకు సిరి ధాన్యాలుగా చెప్పుకునే జొన్నలు, సజ్జలు, కొర్రలు, ఊదలు, అరికెలు, సామల వంటివి వాడకం అనివార్యంగా మారిందని, వీటి వాడకం ద్వారా పోషకాహారలోపాన్ని తగ్గించుకోవచ్చని, మధుమేహం, రక్తపోటు వంటి రుగ్మతలకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రతినిత్యం తమ ఆహారంలో సిరి ధాన్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. చిరు ధాన్యాలను ఉపయోగించి మనకు నచ్చిన రుచుల్లో పదార్థాలు తయారు చేసుకొని తినవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళాశిశు మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 9 నుండి గ్రామపంచాయతీల స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కౌమారదశ బాలికల్లో రక్త హీనత, పోషకాహారలోపం సమస్యలు, వాటి నివారణ గురించి, పలు ఆరోగ్య సమస్యల గురించి తెలియపరచడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు స్థాయిలో నిర్వహించిన ఈ మిల్లెట్ ఫెస్టివల్‌లో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల నుండి తరలి వచ్చిన అంగన్‌వాడీ టీచర్లు సిరి ధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల పదార్థాలను ప్రదర్శించారు. వాటిలో ఉన్న



పోషక విలువల గురించి తెలియపరుస్తూ తయారు చేసిన పోస్టర్లను ఆయా పదార్థాల వద్ద ఏర్పాటు చేసారు. అదేవిధంగా ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న ఇంచార్జి డిసిపిఓ వీరన్న చైల్డ్ హెల్ప్‌లైన్, పిల్లల సమస్యల గురించి, సఖీ సర్వీసెస్ కౌన్సిల్ సరస్వతి సఖీ కేంద్రాల సేవల గురించి వివరించారు. రవీందర్‌గౌడ్ కళాబృందం వారు తమ పాటల ద్వారా పలు ఆరోగ్య అంశాలు, ఐసిడిఎస్ సేవల గురించి వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నలమాస వెంకన్న, ఎంపిటిసి రజిత, ఎంపిడిఓ రోజారాణి, ఎస్ఐ సతీష్‌గౌడ్, పిహెచ్‌సి వైద్యాధికారి యమున, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కేసముద్రం, మార్చి 6, ప్రభాతవార్త**

మండలంలోని విలేజి కేసముద్రం, ఉప్పరపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన వైద్య ఆరోగ్యశాఖ ఉపకేంద్రాల నూతన భవనాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని సక్రమంగా అందించే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. నూతన సబ్‌సెంటర్ భవనాల కొరకు ఒక్కొక్కదానికి రూ. 16 లక్షల చొప్పున వెచ్చించినట్లు తెలిపారు. అనంతరం తాళ్లపూసపల్లి గ్రామ పాఠశాల ప్రాంగణంలో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద రూ.16 లక్షలు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెకులను పంపిణి చేసారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ ఎల్లబోయిన సారయ్య, విజిత రవిచంద్రారెడ్డి, ప్రభాకర్, నవీన్‌రెడ్డి, ప్రవీణ్, నజీర్‌అహ్మద్, శ్రీను, నె ప్రూరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిసిరోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

**గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త**

గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఎంఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను సర్పంచ్ రమేష్‌నాయక్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. పంచాయతి పరిధిలోని పలు వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టి ప్రజలకు మట్టిరోడ్ల అసౌకర్యాన్ని తొలిగించడం జరిగింద



న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కత్తి స్వామి, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, ఉపసర్పంచ్ సంపత్, వార్డు మెంబర్స్ రాణి, కొమ్మాలు, యాకయ్య, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు రసూల్, మండల కార్యదర్శి శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలికల ఆశ్రమపాఠశాల వద్ద మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులను పరిశీలించారు.

# విలేకరి కుటుంబానికి సాయం

**కేసముద్రం, మార్చి 6, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఓ దినపత్రిక విలేఖరి రవిచంద్ర తండ్రి యాదగిరి గతకొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతున్న క్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ సోమవారం ఆయన వారిని పరామర్శించి ఆరి ధ్కసాయమందించాడు. ఈ సందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడే జర్నలిస్టు సోదరులకు ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను, తమ ఫౌండేషన్ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో దామరకొండ ప్రవీణ్, మంద సాయిబాబా, పెద్దగోని వెంకటేశ్వర్లు, సామల నర్సయ్య, సోమ మధు, తండ అనిల్, అన్నెపాక వెంకన్న, ఎసళ్ల సత్యనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణి

**చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త**

మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో విద్యార్థినీలకు సోమవారం పరీక్షల సామాగ్రిని పంపిణి చేశారు. ఏప్రిల్ 3 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు గాను లీడ్ లైబ్రెరి ఫౌండర్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ ముందుకు వచ్చారు. తమవంతు సహాయంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సమాగ్రిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు సమయాన్ని వృదా చేయకుండా చదువులపైనే దృష్టి పెట్టాలన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ

# హోలీ పండుగ సందర్భంగా జాగ్రత్తలు పాటించాలి

-పసర ఎస్‌హెచ్‌ఓ సిహెచ్.కరుణాకర్‌రావు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



గోవిందరావుపేట మండల ప్రజలు హోలీ పండుగ సందర్భంగా తగు జాగ్రత్తలు పాటించాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సిహెచ్.కరుణాకర్‌రావు అన్నారు. సోమవారం పసర పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంల ఎస్ఐ మాట్లాడుతూ.. రంగులు పూసుకునేటప్పుడు జాగ్రత్తగా కళ్ళల్లో పడకుండా పూసుకోవాలని, సహజసిద్ధమైన రంగులనే సాధ్యమైనంత వరకు వినియోగించాలని సింథటిక్ రంగులతో స్కిన్ ఎలర్జీ వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. అలాగే ప్రధానంగా హోలీ పండగ ముంగిపు సందర్భంగా కాలువలు, చెరువులు, కుంటలు ప్రాంతాల్లో ఈతకు వెళ్లినప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈత రానివారు ఆ ప్రాంతాలకు వెళ్లడమే మానుకోవాలని సూచించారు. ఇంటి వద్ద స్నానం చేసి హోలీ పండుగను ముగించుకోవాలని సూచించారు. ఈత అంతంతమాత్రంగా వచ్చిన వారు కూడా లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా మిత్రులతో జాగ్రత్తగా ఎలాంటి ఆపదకు లోను కాకుండా ఉండాలని సూచించారు. పండుగను ఆనందంగా ఆడంబరంగా ఇంటిల్లిపాది జరుపుకోవాలని, ఏ ఇంటిలోనూ విషాదం అలుముకోకుండా చూడాలని అది మన అందరి బాధ్యతగా గుర్తించి మసలుకోవాలని అన్నారు.

# శివలింగాన్ని తాకిన సూర్య కిరణాలు

## సనాతన శివాలయంలో అద్భుతం

**గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త**



గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం సోమవారం ఉదయం ఓ అధ్భుత దృశ్యానికి వేదికగా మారింది. సూర్యభగవానుడి లేత కిరణాలు శివాలయంలో పడమర దిశలోని గర్భగుడిలో ఉన్న శివలింగాన్ని స్పృశించాయి. ఈ అధ్బుత ఘట్టాన్ని తిలకించిన భక్తులు ఆనందంతో పులకించిపోయారు. ఉత్తరాయణ పుణ్య కాలంలో పాల్గుణ శుద్ద చతుర్థశి, శివుడికి ప్రీతిపాత్రమైన సోమవారంరోజు ఉదయం వేళ ఆదిత్యుని లేత కిరణాలు ఆదిదేవుడి ఆలయంలోని శివలింగంపై పడుతున్న దృశ్యం ప్రత్యేకతను సంతరించుకుంది. దీనిని తిలకించిన ఆలయ పూజారితో పాటు భక్తులు ఆ పవిత్ర దృశ్యాన్ని సెల్ కెమెరాల్లో భంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు. ఈ ఆలయంలో ఇటీవలే మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు ఆ సంబురాలు జరుపుకుంటున్న తరుణంలోనే ఆలయంలో ఈ అద్భుతదృశ్యం ఆవిష్కృతం కావడం వారిని మరింత ఆనందానికి గురిచేసింది.

# ప్రైవేటు వాహనంలో వెళ్లి ప్రమాదాలకు గురికావద్దు

**దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు వాహనంలో వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని స్థానిక సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో సోమవారం నర్సంపేట ఆర్టీసి ఆధ్వర్యంలో వికలాంగులకు కన్సీజన్



బస్‌పాస్‌ల మేళ నిర్వహించారు. అనంతరం బస్‌పాస్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు కన్సీజన్ బస్‌పాస్ పొందాలన్నారు. ప్రతి వికలాంగుడు ఆర్టీసి బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌సి రవీందర్, సిబ్బంది మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకానికి ప్రభుత్వ భూమి

**భూప్రక్షాళనకు ముందు...ప్రభుత్వ భూమి..**
**భూప్రక్షాళన తరువాత పట్టాభూమి**
**ప్రభుత్వ భూమిని పట్టాగా మార్చొచ్చా..?**
**(ప్రభుత్వ భూమిలో) పట్టాతో భూ రియల్టర్ల జోరు**
**తహశీల్దార్ తోట శ్రీనాథ్ పట్టా మార్పిడి భూలీల**
**కలెక్టర్‌కు గ్రీవెన్‌సెల్ ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు**
**విచారణకు ఆదేశించిన కలెక్టర్ శశాంక**

ప్రభాతవార్త ప్రతినిది, మహాబూబబాద్

నెల్లికుదురు మండలానికి ఇంచార్జీ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన తోట శ్రీనాథ్ చేశాడని ప్రభుత్వ భూమిని కాస్త పట్టాభూమిగా మార్చాడని, తక్షణమే సంబందిత అధికారిపై చర్య తీసుకొని, అక్రమంగా పట్టాచేసిన పట్టాను రద్దుపర్చి ప్రభుత్వ భూమిని ప్రభుత్వ భూమిగా పరిరక్షించాలని నెల్లికుదురు మండల జర్నలిస్టులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్‌సెల్‌లో పిర్యాదు చేశారు. గ్రీవెన్‌సెల్ ఫిర్యాదు చేసిన అనంతరం జర్నలిస్టు గొల్లపెల్లి విజయబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, లావాణి పట్టా భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని 317సర్వే నెంబర్ భూమిని కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని పట్టాగా చేసుకుని క్రయవిక్రయాలకు పాల్పడానికి సిద్ధమౌతున్నారన్నారు. గతంలో మండల జర్నలిస్టులకు మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 374లో తేది 06/04/2023న నిర్వహించిన అస్సైన్‌మెంట్ కమిటీ సమీవేశంలో తీర్మాణించి నివేశన స్థలాలు ఇచ్చారన్నారు. కాని ఇట్టి సర్వే నెంబర్‌లో అప్పుడే మండల కేంద్రానికి మంజూరైన కస్తూర్బా గురుకుల పాఠశాల మద్యలో జర్నలిస్టు నివేశిత స్థలాలు ఇబ్బందిగా ఉంటుందని ప్రభుత్వం తీసుకుని, తిరిగి 317సర్వే నెంబర్‌లో సంబందిత నివేశిత స్థలాలను మంజూరి చేయడానికి గాను రెవిన్యు అధికారులు ప్రతిపాదించి, స్థల మ్యాపింగ్‌తో సహా, అధికారులు సర్వే నిర్వహించి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి, ఉన్నతాధికారులకు నివేదికలు అందచేసినప్పటికి ఎటువంటి అదేశాలు రానికారణంగా మాకు అప్పగించలేదన్నారు. కానీ అట్టి స్థలాన్ని ఖర్చుపెట్టి చదునుచేసుకున్న క్రమంలో, ఈలోగా గత 40సంవత్సరాలుగా నెల్లికుదురు గ్రామంలో ఏనాడు నివాసం ఉండని లాక్కాకుల యాకమ్మ కానీ ఆమే కుటుంబ సభ్యులు కానీ మాకు ఎకరం పట్టా ఐందని, దీనికి మరికొంత స్థలాన్ని కలుపుని సుమారు 2 ఎకరాల వరకు ఖబ్జాకు పాల్పడ్డారన్నారు. అసలు ప్రభుత్వ భూమికి పట్టా ఏమిటీ ? ఇలా అక్రమంగా 2 ఎకరాల వరకు ఖబ్జా చేయడమేమిటీ..? తక్షణమే ప్రభుత్వ భూమిని పట్టాగా మార్చిగా తహశీల్దార్‌పై చర్యలు తీసుకుని, పట్టాను రద్దుపర్చి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతున్నట్లు తెలిపారు.





## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి వారి సమస్యల పరిష్కారంకోసం దరఖాస్తులనుచేసుకోగా అట్టి ఆర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్నవారికి తమ పరిధిలో ఉన్న మార్గాల ద్వారా వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి సరైన గైడెన్స్ ఇచ్చి పరిష్కారం దిశగా కృషిచేయాలని ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ అలీ, జిల్లాలోని అన్నివిభాగాల అధికారులు పాల్గొన్నారు.



## పది, ఇంటర్ పరీక్షలనిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు

### అధికారుల సమీక్షసమావేశంలో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15నుంచి ఏప్రిల్ మూడవ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, మార్చి 16నుంచి ఏప్రిల్ 4వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష టైం టేబుల్ అని, ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రానికి అనుమతించబడదని పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్, వాచ్, క్యాలిక్యులేటర్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడవని కేవలం హాల్‌టికెట్ మాత్రమే తీసుకవెళ్లాల్సి ఉందిగా తెలిపారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 18సెంటర్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరంకలిపి 9363మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరవుతున్నట్లు, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సీసీకెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలని పరీక్షా జరిగే ప్రాంతాలలో 144సెక్షన్ విధించి జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. పరీక్షా విధులకు హాజరయ్యే సిబ్బందికి గుర్తింపుకార్డులు జారీచేయాలని ఇతరులను ఎట్టిపరిస్థితుల్లో పరీక్షాకేంద్రంలోకి అనుమతించవద్దని, ఫ్లయింగ్ సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామని పరీక్షలకు హాజరైన విద్యార్థులకోసం ప్రత్యేక రవాణా సదుపాయం కల్పించాలని ఆర్‌టీసీ అధికారులను కోరారు. ప్రశ్నపత్రాలు భద్రపరచడం తరలించడంలో పోస్టాఫీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పరీక్షల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం ఏప్రిల్ మూడవ తేదినుంచి 13వ తేదీ వరకు జరగబోయే పదవ తరగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మూడవ తేదీనుంచి 13వ తేదీవరకు జిల్లాలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 6759మంది రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు, జిల్లాలో 42పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షల ఏర్పాట్లకోసం 42మంది చీఫ్‌సూపరింటెండెంట్‌లను 42మంది విద్యాశాఖ అధికారలతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పరీక్షా కేంద్రంలోనికి మొబైల్‌ఫోన్, వాచ్, క్యాలిక్యులేటర్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడవని, కేవలం హాల్‌టికెట్ మాత్రమే తీసుకరావాల్సి ఉందిగా పరీక్షాకేంద్రాలకు అరగంట ముందే విద్యార్థులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఐఈవో బి.శ్రీనివాస్, డీఈవో కె.రాము, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



భూపాలపల్లి, మార్చి06, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 28 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, మార్చి06, ప్రభాతవార్త:



ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి హాల్లో మహిళా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఉదయం 9గంటలకు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారిగా మహిళా డాక్టర్లు పనిచేసే పిహెచ్‌సిలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆరోజు మహిళా డాక్టర్‌లను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ద్వారా మహిళలను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఐడిఓసిలో కార్యక్రమాన్ని నిర్వహించి మహిళా శానిటేషన్ సిబ్బందిని, అంటెడర్లను, మున్సిపాలిటి వర్కర్లను సన్మానించాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, డేవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, డిఆర్డిడిప పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు జరిగిన క్రీడా పోటీలలో భాగంగా జెండా ఊపి ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్ ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అడీషనల్ కలెక్టర్‌ను కలిసి సింధూరంతో బొట్టుపెట్టి హోలి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో క్యారం, చెస్, టెన్నికాయిల్, తాడులాగడం, రన్నింగ్, లెమన్ స్పూన్, రన్నింగ్, మొదలగు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షు తెలియజేస్తూ చాలా మంది మహిళా ఉద్యోగులు ఉత్సాహంతో పాల్గొనడం సంతోషించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి కొద్దిసేపు కుర్చీ పరుగు పోటీలో పాల్గొని ఆడారు. ఈ క్రీడా పోటీలలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డిఆర్‌ఏవో, వైస్ ప్రెసిడెంట్ మాధవిలత, ఈడీ ఎస్‌సి కార్పొరేషన్ సెక్రటరీ వరలక్ష్మి, తదితర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

